1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers

సంపుటి : 2 సంచిక : 124 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 18 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 124 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 18 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-

ప్రతి కుటుంబానికి ఇళ్లు



- 2029 కల్లా హామీలు నెరవేరుస్తాం
- ఒకప్పుడు అనంతపురం కరువు జిల్లా.. ఇప్పుడు 26 జిల్లాల్లో 5వ స్థానం
- త్రిభాషా సూత్రంపై రాద్ధాంతం వద్దు
- పతి నియోజవర్గానికీ విజన్ డాక్యుమెంట్
- పైలట్ ప్రాజెక్టుగా కుప్పం, పిఠాపురం, మంగళగిరి, ఉరవకొండ నియోజకవర్గాలు
- శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజెంటేషన్

అమరావతి

ప్రతి కుటుంబానికి కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ప్రతి కుటుంబానికి ఇళ్లు, పారిశుధ్య సౌకర్యం, నీటి సరఫరా, ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్, డిజిటల్ కనెక్టవిటీ, ఎలక్ట్రిసిటీ, సోలార్ రూఫ్ టాప్, రహదారుల అనుసంధానం, డ్రైనేజీ నెట్వర్క్, వేస్ట్ టు వెల్త్, స్ట్రీట్ లైటింగ్, సోషల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేస్తాం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సోమవారం జరిగిన శాసనసభ సమావేశంలో జరిగిన లఘు చర్చలో 'స్వర్ణాంధ్ర విజన్-2047'లో భాగంగా రూపొందించిన నియోజకవర్గాల-2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించి, ప్రజెంటేషన్ ఇచ్చారు. స్వర్ణాంధ్ర విజన్ - 2047 సాధనలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, వాటిని అమలు చేసి నియోజకవర్గ అభివద్ధికి ఎమ్మెల్యేలు సంకల్పం తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ముందు కుప్పం, పిఠాపురం, మంగళగిరి, ఉరవకొండ నియోజకవర్గాలకు విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసినట్టు చెప్పారు. నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్‌ను సఫలీకతం చేసుకునేందుకు ఎమ్మెల్యేలకు అవకాశం కల్పిస్తున్నామని, దీనికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. మండల, మున్సిపాలిటీ విజన్ యాక్షన్ ప్లాన్‌ను గ్రామ, - మిగతా3లో

నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటోంది

- ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దాని ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడం లేదు
- బీజేపీ ప్రభుత్వం ఇంకెన్నాళ్లు ప్రజల నుంచి వసూళ్లకు పాల్పడుతూ వారిని దోచుకుంటుంది
- పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు కన్నీరు పెట్టుకుంటున్నారు
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం

వైఎస్ఆర్ కడపగా జిల్లా పేరు మార్చాలని నిర్ణయం
కేబినెట్‌లో కీలక నిర్ణయం.. వైఎస్ఆర్ జిల్లా పేరు మార్పు
సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం
పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం
పలు కీలక నిర్ణయాలు తీసుకున్న చంద్రబాబు కేబినెట్
కేబినెట్ భేటీ ముగిశాక చంద్రబాబుతో పవన్ ప్రత్యేక సమావేశం

అమరావతి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సోమవారం రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుపై మంత్రులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. మంత్రులతో మాట్లాడిన అనంతరం ఎస్సీ వర్గీకరణ బిల్లుపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజీవ్ రంజన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించింది. రాష్ట్రం యూనిట్‌గా రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. జిల్లా యూనిట్‌గా చేయాలని కొంతమంది మంత్రులు కోరారు. అలా చేస్తే న్యాయ పరమైన చిక్కులు వస్తాయని అధికారులు తెలిపారు. - మిగతా3లో

'అంత మాట అంటారా?.. పిల్ల చేష్టలు వద్దు'

- పబ్లిక్‌లో ఏది పడితే అది మాట్లాడాతానంటే ఇక్కడ కుదరదు
- చీఫ్ మినిస్టర్ రాష్ట్రంలో అత్యద్భుతంగా పరిపాలన సాగిస్తున్నారు
- అటువంటి నాయకుడ్ని ఔరంగజేబుతో పోలుస్తారా?
- ఇది కచ్చితంగా ఖండించాల్సిన అంశమే

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై శ్రీవారి దర్శనం

సోమవారం, మంగళవారం వీఐపీ బ్రేక్ దర్శనం
బుధవారం, గురువారం రూ. 300 ప్రత్యేక దర్శనం
సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు టీటీడీ నిర్ణయం

అమరావతి

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై శ్రీవారి దర్శనం కల్పించేందుకు అనుమతించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించింది. ఈ మేరకు టీటీడీ అధికారులు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. తెలంగాణ నేతల సిఫార్సు లేఖలపై సోమవారం, మంగళవారం వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించి ఆదివారం, సోమవారం మాత్రమే లేఖలు స్వీకరిస్తామని తెలిపారు. బుధవారం, గురువారం రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనాలకు (ఏ రోజుకు ఆ రోజే) లేఖలు అనుమతిస్తామని స్పష్టం చేశారు. ఆయా రోజుల్లో ప్రజాప్రతినిధులకు సంబంధించి ఒక లేఖ - మిగతా3లో

అమరావతికి రీ లాంచ్

- ఆంధ్రుల కలల రాజధానికి కొత్త రెక్కలు వచ్చేశాయ్
- ఇప్పుడు ఎలాంటి ఆటంకాలు లేవ్. అడ్డంకులు అసలే లేవు
- రోడ్ మ్యాప్ క్లియర్ గా ఉంది. టార్గెట్ కనిపిస్తూనే ఉంది
- అందాల్సిన నిధులు వస్తూనే ఉన్నాయి. చేయాల్సిన పనులు ఖరారయ్యాయ్

విజయవాడ

ఏపీ కలల రాజధాని అమరావతి స్వయం సమృద్ధి ప్రాజెక్టుగా ఘనంగా రీలాంచ్ కాబోతోంది. ఒక్కసారి పనులు మొదలు పెట్టి మూడేళ్లలో పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం పట్టుదలగా ఉంది.ప్రధాని చేతుల మీదుగా రీలాంచ్ కు రెడీ అవుతోంది. అవును ఆంధ్రుల కలల రాజధానికి కొత్త రెక్కలు వచ్చేశాయ్. ఇప్పుడు ఎలాంటి ఆటంకాలు లేవ్. అడ్డంకులు అసలే లేవు. గ్రహణాలన్నీ వీడిపోయాయ్. రోడ్ మ్యాప్ క్లియర్ గా ఉంది. టార్గెట్ కనిపిస్తూనే ఉంది. అందాల్సిన నిధులు వస్తూనే ఉన్నాయి. చేయాల్సిన పనులు ఖరారయ్యాయ్. కలల్ని సాకారం చేస్తూ అద్భుతమైన, అందమైన రాజధాని అమరావతి సాక్షాత్కారం చేసుకునేందుకు రీస్టార్ట్ అవుతోందిఅమరావతికి ఇప్పుడు అన్నీ మంచి శకునాలే కనిపిస్తున్నాయి. 2028 నాటికి రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. అన్ని పనులను మరికొద్ది రోజుల్లోనే ఒకేసారి మొదలు పెట్టి రాజధాని నిర్మాణ - మిగతా3లో

కులం గురించి మాట్లాడితే సహించేది లేదు

- ఎవరైనా కుల వివక్ష గురించి మాట్లాడితే సహించేదిలేదన్న నితిన్ గడ్కరీ
- కుల మతాలు, భాష తదితరాల ఆధారంగా సమాజంలో ఎవరిపైనా వివక్ష చూపరాదని సూచన
- కులం, మతం, భాష ఆధారంగా ఎవరూ గొప్పవారు కాలేరన్న గడ్కరీ

బాపట్ల జిల్లా పర్యటనకు వైఎస్ జగన్

తాడేపల్లి

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మంగళవారం బాపట్ల జిల్లా మేదరమెట్లలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తల్లి పిచ్చమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించనున్నారు. వైవీ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు.

వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తల్లి యర్రం పిచ్చమ్మ(85)సోమవారం కన్నుమూశారు. పిచ్చమ్మ మృతిపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పిచ్చమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. మాతృమూర్తి మృతి వార్త తెలియడంతో వైవీ సుబ్బారెడ్డి హుటాహుటిన ఢిల్లీ నుంచి ఒంగోలుకు బయలుదేరారు. పార్లమెంట్ సమావేశాల కోసం సుబ్బారెడ్డి నిన్ననే ఢిల్లీకి వెళ్లారు. నేడు ఒంగోలులోనే సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ పార్థివదేహం ఉండనుంది. రేపు ఉదయం 10:30 గంటలకు మేదరమెట్లలో ఆమె అంత్యక్రియల జరగనున్నాయి. రేపు బాపట్ల జిల్లా పర్యటనలో భాగంగా మేదరమెట్లలో పిచ్చమ్మ పార్థివదేహానికి వైఎస్ జగన్ నివాళులు అర్పిస్తారు.

వందే భారత్ స్పీడ్ వేగం ఎందుకు తగ్గుతోంది?

- హైస్పీడ్ రైలు సగటు వేగం ఎందుకు తక్కువగా ఉంది
- ప్రభుత్వ ప్రణాళిక.. రైలు వేగంతో నడిపేందుకు ఏం చర్యలు తీసుకున్నారు
- రైలు వేగం ఇంజిన్‌పై మాత్రమే ఆధారపడి ఉండదు
- రైలు నడిచే ట్రాక్‌పై సైతం ఆధారపడి ఉంటుంది
- రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతానికి నివేదికను యధాతథంగా ఆమోదిద్దామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

వైఎస్ఆర్ జిల్లా పేరు మార్పుపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వైఎస్ఆర్ కడపగా జిల్లా పేరు మార్చాలని నిర్ణయించింది. సోమవారం అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైఎస్ఆర్ జిల్లాకు కడప పేరు కలుపుతూ కెబినెట్ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇకపై వైఎస్ఆర్ జిల్లాను వైఎస్ఆర్ కడప జిల్లాగా పరిగణించనున్నారు. గతంలో వైఎస్ఆర్ కడప జిల్లా పేరు ఉండేది. అయితే గత వైసీపీ ప్రభుత్వం జిల్లా పేరులోని కడప తొలగించింది. దీంతో నాటి నుంచి వైఎస్ఆర్ జిల్లాగా వ్యవహరిస్తున్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పని చేశారు. అయితే రెండోసారి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2009,సెప్టెంబర్ 2వ తేదీన హెలికాప్టరు దుర్ఘటనలో ఆయన మరణించారు. ఈ నేపథ్యంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం.. వైఎస్ రాజశేఖరరెడ్డి సొంత జిల్లా అయిన కడప జిల్లా పేరును వైఎస్ఆర్ కడప జిల్లాగా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అధినేత, వైఎస్ఆర్ తనయుడు వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చారు. దీంతో ప్రభుత్వం చేపట్టిన పథకాలకే కాదు.. పలు సంస్థలకు సైతం వైఎస్ఆర్ పేరు పెట్టారు. ఆ క్రమంలో వైఎస్ఆర్ కడప జిల్లా పేరును మార్చారు. అందులోని కడపను తీసి వేశారు. దీంతో వైఎస్ఆర్ జిల్లాగా మారింది. అయితే కూటమి ప్రభుత్వం సోమవారం జరిగిన కేబినెట్‌లో వైఎస్ఆర్ కడప జిల్లాగా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. బ్రిటిష్ కాలం నాటి నుంచి కడప జిల్లాకు ఘనమైన చరిత్ర ఉంది. ఎన్నో శతాబ్దాల పాటు కడప జిల్లా పేరు మనుగడలో ఉంది. అలాంటి పేరును తొలగించి.. కేవలం వైఎస్ఆర్ పేరు మాత్రమే ఉండడం పట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తాయి. అలాంటి వేళ.. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

చేనేత కార్మికుల ఇళ్లకు 200 యూనిట్ల వరకు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ఆమోదం లభించింది. నంబూరులో వీవీఐటీయూ విద్యాసంస్థకు ప్రైవేట్ వర్సిటీ హోదా కల్పిస్తూ ఆమోదం తెలిపింది. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో రెన్యూవబుల్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. పలు సంస్థలకు భూకేటాయింపులకు కూడా నేటి కేబినెట్ సమావేశంలో ఆమోదం లభించింది.

అటు, ఎస్సీ వర్గీకరణపై రాజీవ్ రంజన్ మిశ్రా సమర్పించిన నివేదికకు కూడా కేబినెట్ ఆమోదించింది. రాష్ట్రాన్ని యూనిట్ గా వర్గీకరణ చేయాలని నివేదిక కమిషన్ ఇవ్వగా, జిల్లాను యూనిట్ గా తీసుకుని వర్గీకరణ చేయాలన్న ఎమ్మెల్యేల ప్రతిపాదనపైనా కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకోవాలని నిర్ణయించారు. 2026 జనాభా లెక్కలు వచ్చాక జిల్లాను యూనిట్ గా తీసుకుని వర్గీకరణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసి జాతీయ ఎస్సీ కమిషన్ కు పంపాలని నిర్ణయించారు. బుడగజంగాలు, మరో కులాన్ని ఎస్టీల్లో చేర్చేందుకు తీర్మానం చేయాలని నిర్ణయించారు. వైఎస్సార్ జిల్లాను వైఎస్సార్ కడప జిల్లాగా పేరు మార్చుతూ నేటి కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. పెనమలూరులోని తాడిగడప మున్సిపాలిటీకి వైఎస్సార్ పేరు తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు.

అమరావతికి రీ లాంచ్

-మొదటిపేజీ తరువాయి

పనుల్ని రీలాంఛ్ చేయబోతోంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా పనుల్ని అట్టహాసంగా మొదలు పెట్టబోతోంది చంద్రబాబు ప్రభుత్వం. ఆంధ్రుల ఆశల్ని సజీవంగా ఉంచుతూ సరికొత్త రాజధానిని ఆవిష్కరించేందుకు పెద్ద ముందడుగు పడబోతోంది. ఇక ఒక్కసారి పని మొదలైందంటే ఆగేదే లేదు. ఎక్కడా తగ్గేదే లేదు. 2028 దాకా నాన్ స్టాప్, అన్ స్టాపబుల్ అంతే.నిజానికి అమరావతి కాల పరీక్షకు తట్టుకుని నిలబడింది. గతంలో చేపట్టిన నిర్మాణాలు స్ట్రాంగ్ గానే ఉన్నాయని టెక్నికల్ కమిటీలు తేల్చాయి. అందుకే వాటి పనుల్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లడమే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ముందుంది. అటు చంద్రబాబు సర్కార్ కూడా ఈసారి గట్టి సంకల్పమే తీసుకుంది. అటు చూస్తే కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా పూర్తిగా ఉండడంతో కచ్చితంగా రాజధానిని నిర్మించి నిలబెట్టి జనం ముందు ఉంచేలా మాస్టర్ ప్లాన్ రెడీ చేసింది. అమరావతి అంటే తిరుగులేనిది. ఈ పేరుకు ఓ బ్రాండ్ ఉంది. స్టామినా ఉంది. అంతకు మించి హిస్టరీ ఉంది. ఎవరు వచ్చినా.. ఇంకెవరు పాలించినా.. రాజధానిగా అమరావతి చెరిగిపోని ముద్ర వేయబోతోంది. చరిత్ర సృష్టించబోతోంది. ఎన్ని కాలాలైనా సగర్వంగా చెప్పుకునేలా ఉండబోతోంది.రాజధాని ఈ ప్రాంతంలోనే ఏర్పాటవుతుందని చెప్పడమే తరువాయి. 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల త్యాగం వృధాగా పోలేదు. వారి పోరాటాలు వృధా అవలేదు. రాజధాని నిర్మాణం కోసం 64 వేల కోట్లు అవసరమవుతున్నాయ్. ఈ నిధులతో ఒక అడగు ముందుకు పడితే మిగితా పనులన్నీ వెంట వెంటనే జరగడం ఖాయమే. ఇది సస్టైనబుల్ ప్రాజెక్ట్. రాజధాని అన్నది అవకాశాలను సృష్టిస్తుంది. ఉపాధిని పెంచుతుంది. సౌకర్యాలు తీసుకొస్తుంది. సంపదను సృష్టిస్తుంది. అంటే పెట్టిన ఖర్చు తీరడమే కాదు.. అంతకు మించి ఎవరూ ఊహించని ప్రయోజనాలను రాజధాని అందించబోతోంది.పీపుల్స్ క్యాపిటల్ అని రాజధాని అమరావతికి క్యాప్షన్ ఇచ్చారు. అంటే అందరినీ అక్కున చేర్చుకునేలా ఉపాధి అవకాశాలు పెంచేలా, ప్రపంచంలోనే టాప్-5 నగరాల్లో ఒకటిగా ఉండేలా డిజైన్ చేశారు. మోస్ట్ అడ్వాన్స్ డ్ టెక్నాలజీతో పాటు మెరుగైన మౌలిక వసతులు రాబోతున్నాయి. నెక్ట్ జెనరేషన్ క్యాపిటల్ సిటీ ఎలా ఉంటుందో అమరావతి పూర్తయ్యాక చూస్తే తెలుస్తుంది. నిజానికి రాజధాని నిర్మాణం ఎవరికీ రాని, చాలా అరుదైన అవకాశం. దీన్ని సీఎం చంద్రబాబు సంపూర్ణంగా పూర్తి చేసేలా బాధ్యత భుజానికెత్తుకున్నారు. కలల రాజధానిని

సాకారం చేసి చూపిస్తామన్నారు.అమరావతిలో 40 వేల కోట్ల రూపాయల విలువైన నిర్మాణ పనులకు సీఆర్‌డీఏ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్డీయే సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రాజధానిలో నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టు ఏజెన్సీలకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ పూర్తికాగానే రాజధానిలో పనులు ప్రారంభం అయ్యే ఛాన్స్ ఉంది. 73 పనులకు సీఆర్‌డీఏ నుంచి అనుమతి వచ్చింది. 63 పనులకు టెండర్లు పూర్తి చేశారు. వాటి విలువ 39,678 కోట్లుగా ఉంది. అమరావతిలో గవర్నమెంట్ కాంప్లెక్స్ లో ఇళ్లు, భవన నిర్మాణాలు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం మొత్తంగా 64 వేల 721 కోట్లు అవసరం కానున్నాయి. వివిధ రకాల ఆదాయ మార్గాల ద్వారా అమరావతి పనులు చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు రెడీ చేసి పెట్టుకుంది.అమరావతికి వరల్డ్ బ్యాంకు, ఏడీబీ బ్యాంకు కలిపి 13 వేల 400 కోట్ల రూపాయల రుణం ఇస్తుండగా, ఐఈచి బ్యాంక్ 5 వేల కోట్ల రూపాయల రుణం ఇస్తోంది. అటు హడ్కో 11 వేల కోట్లు అప్పుగా ఇవ్వబోతోంది. అయితే ఈ అప్పులను ఎఫ్ఆర్బీఎం పరిధిలోకి తీసుకురాబోమని కేంద్రం తాజాగా పార్లమెంట్ సాక్షిగా ప్రకటించింది. ఈ రుణాలను ఆంధ్రప్రదేశ్ అప్పుల పరిమితిలో లెక్కించకూడదని నిర్ణయించినట్లు పార్లమెంట్‌కు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి చెప్పారు.2014-19లో 131 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ప్రతిష్ఠాత్మక సంస్థలకు 1,277 ఎకరాలు ఇచ్చారు. అయితే గత ఐదేళ్లు రాజధాని నిర్మాణం జరగకపోవడంతో ఆ సంస్థల్లో కొన్ని వెనక్కు వెళ్లాయి. భవనాలు నిర్మించుకునేందుకు ఇంట్రెస్ట్ చూపలేకపోయాయి. ఇందులో ఆర్బీఐ, బిట్స్ పిలానీ సహా కీలక సంస్థలెన్నో ఉన్నాయి. ఇప్పుడు మళ్లీ కదలిక వస్తోంది. తాజాగా 31 సంస్థలకు 629 ఎకరాలు భూమి ఇచ్చారు. గత ప్రభుత్వం ఆర్-5 జోన్‌లో 50 వేల మందికి ఒక సెంటు భూమి అమరావతిలో ఇచ్చింది. అయితే వారికి వేరేచోట భూమి కేటాయిస్తామని కూటమి ప్రభుత్వం అంటోంది.కూటమి ప్రభుత్వం వచ్చాక 8 నెలల్లో సమస్యలు పరిష్కరించి టెండర్లు ఆహ్వానించిన పరిస్థితి ఉంది. దీన్ని ప్రయారిటీగా తీసుకోవడంతోనే ఇదంతా జరుగుతోంది. ఈనెల 17న జరిగే కేబినెట్‌లో వీటన్నింటికీ ఆమోదం పొంది వెంటనే పనులు ప్రారంభించబోతున్నారు. ఏప్రిల్ నెల నుంచి అమరావతి అభివృద్ధి పనుల్లో 20 వేల మంది పాల్గొనబోతున్నారు. ఎన్టీఆర్ విగ్రహం, ఐకానిక్ బిడ్జ్ సహా ఇంకెన్నో రాబోతున్నాయి. ఈ పనులన్నిటికీ ప్రధాని మోడీ రీలాంఛ్ చేయడం ద్వారా నాన్ స్టాప్ గా జరగబోతున్నాయి. అటు రాజధాని ప్రాంతంలో అభివృద్ధి చేసిన ప్లాట్లను మూడేళ్లలో రైతులకు అప్పగిస్తారు.

వర్మ త్యాగంపై సోషల్ మీడియాలో ఫైట్

కాకినాడ : జనసేన ఆవిర్భావ దినోత్సవం నాడు పిఠాపురంలో జరిగిన సమావేశం తర్వాత రాష్ట్రంలో కూటమిలోని ప్రధాన పార్టీలైన టీడీపీ, జనసేన క్యాడర్ మధ్య గ్యాప్ పెరిగింది. పిఠాపురం వేదికగా చేసిన వ్యాఖ్యలు రెండుపార్టీల క్యాడర్ సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకునే పరిస్థితి ఏర్పడింది. పార్టీ అగ్రనేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ మధ్య కెమెస్ట్రీ బాగానే ఉన్నప్పటికీ క్యాడర్ మాత్రం పూర్తిగా ఈ సభ తర్వాత విడిపోయినట్లే కనిపిస్తుందని సోషల్ మీడియాలో పోస్టింగ్ లు చూస్తుంటే అర్థమవుతుంది. ఇద్దరు ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటూ ఎవరి వల్ల గెలుపు అనే అంశంపై తమకు తోచినట్లు పెడుతున్న కామెంట్స్ కాక రేపుతున్నాయ్. జయకేతనం సభలో పవన్ కల్యాణ్ తో పాటు నాగబాబు చేసిన వ్యాఖ్యలు ఉష్ణోగ్రతల కంటే గరిష్టంగా హీట్ ను రెండు పార్టీలలో పుట్టించిందనే చెప్పాలి. నాలుగు దశాబ్దాల చరిత్ర ఉన్న తెలుగుదేశాన్ని తానే నిలబెట్టానని పవన్ కళ్యాణ్ అన్న కామెంట్లు, వర్మను ఉద్దేశించి నాగబాబు పరోక్షంగానే చేసిన కామెంట్ల పైనే ఇప్పుడు సోషల్ మీడియాలో తమ్ముళ్లు బాధపడిపోతున్నారు. తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నలభై ఏళ్ల చరిత్ర ఉన్న పార్టీని ఒకరు నిలబెట్టేదేంటని ప్రశ్నిస్తున్నారు. తమకు 175 నియోజకవర్గాల్లో ఓటు బ్యాంకు, క్యాడర్ బలంగా ఉందని, జనసేన ఎన్ని నియోజకవర్గాల్లో బలంగా ఉందో చెప్పాలంటూ నిలదీస్తున్నారు. ఈ విషయాలు తెలియకుండా మాట్లాడితే ఊరుకోబోమంటూ ఒకరకంగా వార్నింగ్ లు ఇచ్చినట్లే వారి కామెంట్స్ కనపడుతున్నాయి జనసేన క్యాడర్ కూడా

ధీటుగానే సమాధానం ఇస్తుంది. నిజానికి జైల్లో ఉన్న చంద్రబాబును పవన్ కల్యాణ్ పరామర్శించడం దగ్గర నుంచి కూటమి ఏర్పాటు వరకూ ఆయన చేసిన కృషిని మరిచిపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. కష్టకాలంలో ఉన్న టీడీపీని పవన్ కల్యాణ్ ఆదుకున్న విషయాన్ని ఎవరైనా ఒప్పుకుని తీరాల్సిందేనని, ఆయన చేసిన వ్యాఖ్యల్లో తప్పేముందని నిలదీస్తున్నారు. తాము కష్టపడి పనిచేయడం, తక్కువ సీట్లకే పోటీ చేయడం, ఉభయ గోదావరి జిల్లాల్లో తమకు పట్టున్నా ఓటు చీలకుండా కూటమి గెలుపునకు కారణం ఎవరనివారు సోషల్ మీడియా వేదికగా అంటున్నారు. దీంతో .. కూటమి మధ్య అగాధం ఏర్పడుతుందనే ఆందోళన ఇరు పార్టీల నేతల్లో కనిపిస్తుంది. నాగబాబు విషయాన్ని పెద్దగా సీరియస్ గా తీసుకోకపోయినా.. వర్మ చేసిన త్యాగాన్ని ఆయన కించపర్చడం ఏంటని టీడీపీ క్యాడర్ గుర్రుగా ఉంది. గతంలో వర్మ స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసినప్పుడు ఎవరికి ఎన్ని ఓట్ల శాతం వచ్చాయో తెలుసుకుంటే బాగుంటుందని కూడా సూచిస్తున్నారు. కూటమి అంటే కలసి పోటీ చేయడం, కలసి పనిచేయడమేనని, అంతే తప్ప ఏ ఒక్కరి వల్లో విజయం సాధ్యం కాదని, రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరమని భావించి జనం ఓట్లేశారని తెలుగు తమ్ముళ్లు అంటున్నారు. ఇదే సమయంలో జనసేన ను కించపరిస్తే నష్టపోయేదే మీరేనంటూ జనసైనికులు కూడా హెచ్చరిస్తున్నారు. మొత్తం మీద జయకేతనం సభ మాత్రం రెండు పార్టీల క్యాడర్ లో గ్యాప్ మాత్రం బాగానే కనిపిస్తుంది. ఇద్దరూ సంయమనం పాటిస్తేనే మంచిదని, లేకుంటే ఇరువురికి నష్టమన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది.

ప్రతి కుటుంబానికి ఇళ్లు

-మొదటిపేజీ తరువాయి

వార్డు సచివాలయం యూనిట్‌గా తీసుకుని అమలయ్యేలా చూస్తామన్నారు. జిల్లా విజన్ డాక్యుమెంట్ రూపొందించి కలెక్టర్ల సదుస్సులో విడుదల చేస్తామని ప్రకటించారు. ప్రతి చివరి వ్యక్తిని కూడా విజన్‌లో భాగస్వామిని చేస్తామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయితే ప్రస్తుతం నెలకొన్న సమస్యలు ప్రజలు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలాగా పరిశ్రమలు తరిమేయడం కాకుండా... తీసుకురావడం నేర్చుకోవాలని ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. పరిశ్రమలు తేవడంలో మీరు కూడా భాగములు అవ్వాలని సూచించారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఉండాలి...అలానే ఉపాధి కలగాలంటే పరిశ్రమలు రావాలి... సేవల రంగం వద్ధితో ఆదాయం పెరుగుతుందని చెప్పారు. ఒకప్పుడు అనంతపురం కరవు జిల్లా. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా ఉన్నప్పుడు అనంతపురం, మహబూబ్ నగర్ జిల్లాలు సవాల్‌గా ఉండేవి. కష్ణానది పక్కనున్న మహబూబ్ నగర్‌కు నీళ్లుండేవి కాదు. ఆ రెండు జిల్లాలపై ఎక్కువ శ్రద్ధ పెట్టేవాన్ని. విజయవాడ, శ్రీకాకుళం, ఆదిలాబాద్ జిల్లాలకు నీళ్లున్నా అభివద్ధిలేదు. కానీ ఇప్పుడు అనంతపురం జిల్లా 26 జిల్లాల్లో 5వ స్థానంలో ఉంది. మొదటి స్థానానికి వచ్చినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. వికసిత్ భారత్‌లో భాగంగా స్వర్ణాంధ్ర%-%2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించుకున్నాం. దీనికి అనుగుణంగా ప్రతి ఏటా 15 శాతం వద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకున్నాం. 2047 నాటికి రాష్ట్రాన్ని రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనేది మా ప్రభుత్వ ఆశయం. తలసరి ఆదాయం రూ.55 లక్షలకు చేరుకునేలా ప్రణాళికలు అమలు చేస్తాం. ఇంగ్లీష్ మీడియంతో నాలెడ్జ్ వస్తుందని చెబుతున్నారు. కానీ భాష కేవలం కమ్యునికేషన్‌కు మాత్రమే. మాతభాషలో చదువుకున్న వారే ప్రపంచ వ్యాప్తంగా రాణించారు. భాష అనేది ద్వేషించడంలో అర్థం లేదు. మాతభాష తెలుగు, హిందీ జాతీయ భాష, అంతర్జాతీయ భాష ఇంగ్లీష్. మన వాళ్లు జపాన్, జర్మనీ, ఇతర దేశాలకు వెళ్తున్నారు. అవసరమైతే ఆ భాషలను మనం నేర్చుకుంటే ఉద్యోగావకాశాలు పెరుగుతాయి.

స్వర్ణాంధ్రకు పది సూత్రాలు..

స్వర్ణాంధ్ర విజన్ 2047 సాకారానికి 10 సూత్రాలు... స్వర్ణాంధ్రకు మార్గదర్శకాలు. పేదరికం లేని సమాజం, ఉద్యోగ, ఉపాధి కల్పన, నైపుణ్యం%-%మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, ఫార్మర్ అగ్రిటెక్, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్.

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై శ్రీవారి దర్శనం

-మొదటిపేజీ తరువాయి

మాత్రమే (ఆరుగురు భక్తులకు మించకుండా) స్వీకరించనున్నారు. ఈ విధానం మార్చి 24 నుంచి అమలు చేయనున్నట్లు తితిదే వెల్లడించింది.

జగన్ తీరుపై నాయకులు అసంతృప్తి

నెల్లూరు : జగన్‌ను ఒకప్పుడు వైసీపీ నేతలు ఎంతో అభిమానించేవారు. జగన్ మాటకు కనీసం ఎదురు చెప్పేవారు కారు. కానీ ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది. అధినేత తీరుపై నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ లబ్ధి చేకూరే విషయాల్లోనూ జగన్ నిర్లక్ష్యంగా ఉంటున్నారని.. ఇలాగైతే కష్టమే అని అంటున్నారువైసీపీ చీఫ్ జగన్ రాజకీయ వ్యూహాలు పక్కాగా ఉంటాయని.. ప్రత్యర్థులు పసిగట్టలేరని 2024 ఎన్నికలకు ముందు ఆ పార్టీ నేతలు ధీమాగా ఉండేవారు. కానీ.. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత.. ఆ నమ్మకం పోయింది. దీంతో చాలామంది నేతలు తమదారి చూసుకున్నారు. ఇతర పార్టీల్లోకి వలస వెళ్లారు. అయినా జగన్ తీరులో మార్పు లేదని.. సొంత పార్టీ నేతలే చెబుతున్నారుఎల్లప్పుడూ జగన్ వెన్నంటే ఉండే నాయకులు వెళ్లిపోయినా.. జగన్ పెద్దగా పట్టించుకోలేదు. కనీసం వద్దని చెప్పినట్టు కూడా వార్తలు రాలేదు. పైగా వారిపై సోషల్ మీడియాలో దాడి పెరిగింది. దీనిపైనా వైసీపీలో చర్చ జరుగుతోంది. ఎన్నికల్లో ఓడిపోవడం, లీడర్లు వెళ్లిపోవడం సంగతి ఎలా ఉన్నా.. రాజకీయంగా లబ్ధి చేకూరే విషయాల్లోనూ జగన్ తీరు మారడం లేదని ఆ పార్టీ సీనియర్ నేత ఒకరు చెప్పారు.ఇటీవల అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. ప్రతిపక్ష నేత హోదా కోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో అసెంబ్లీకి వెళ్లకుండా మీడియా ద్వారా ప్రశ్నిస్తానని జగన్ స్పష్టం చేశారు. అయితే.. ఇది సరికాదని కొందరు నేతలు జగన్‌కు చెప్పే ప్రయత్నం చేసినట్టు తెలిసింది. ప్రజల తీర్పును గౌరవించి.. అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీయాలని, గత ప్రభుత్వంపై జరిగే దాడిని ఎదుర్కొవాలని నేతలు చెప్పినట్టు సమాచారం. అయినా జగన్ పెద్దగా పట్టించుకోలేదని తెలిసింది.గతంలో చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేల దాడి తీవ్రంగా ఉండేది. అయినా చంద్రబాబు సభకు వచ్చి తన బాధ్యతను నిర్వర్తించారు. హద్దులు దాటి ప్రవర్తించిన కారణంగా శపథం చేసి బయటకొచ్చారు. మళ్లీ సీఎంగానే అసెంబ్లీలో అడుగుపెట్టారు. చంద్రబాబును ఆ స్థాయిలో కించపరిచారు కాబట్టే.. ప్రజల్లో ఆయనపై సానుభూతి పెరిగింది. కానీ.. జగన్ ఆ అవకాశాన్ని వదులుకున్నారు' అని కృష్ణా జిల్లాకు చెందిన వైసీపీ సీనియర్ నేత 'హిందుస్తాన్ టైమ్స్ తెలుగు'తో మాట్లాడుతూ చెప్పారు.ప్రస్తుతం జగన్ కేసీఆర్‌తో పోల్చుకుంటున్నారు. ఆయన కూడా అసెంబ్లీకి వెళ్లడం లేదు అని. కానీ.. తెలంగాణలో కేసీఆర్ పరిస్థితి వేరు. ఇక్కడ జగన్ పరిస్థితి వేరు. తెలంగాణలో కేసీఆర్‌పై ఈగ కూడా వాలకుండా.. హరీష్ రావు, కేటీఆర్ చూసుకుంటారు. ప్రభుత్వంపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. ఇక్కడ జగన్‌కు ఆ పరిస్థితి లేదు. ప్రభుత్వం దాడిని ఒక్క జగన్ మాత్రమే ఎదుర్కొవాలి. కేసీఆర్ లాంటి సైన్యం జగన్‌కు లేదు' అని ఏలూరు జిల్లాకు చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెప్పారు.'ప్రభుత్వం నుంచి ఎదురయ్యే అవమానాలు భరించినప్పుడే ప్రజల్లో సానుభూతి పెరుగుతుంది. జగన్ కేవలం సంక్షేమ పథకాలనే నమ్ముకున్నారు. అవతలి నుంచి వచ్చే దాడిని సరైన పద్ధతిలో ఎదుర్కోలేదు. అవాస్తవాలు ప్రచారం చేసినా.. జగన్ సరిగా తిప్పికొట్టలేదు. ఫలితంగానే ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితం అయ్యాం. ప్రస్తుతం ప్రభుత్వంపై అంత వ్యతిరేకత లేదు. భవిష్యత్తులో చెప్పలేం. కానీ.. కొన్ని లోపాలు ఉన్నాయి. వాటిని వాడుకోవడంలో మా పార్టీ విఫలం అవుతోంది' అని ప్రకాశం జిల్లాకు చెందిన వైసీపీ సీనియర్ నేత చెప్పారు'ఇప్పుడు ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాలు చేసే అవకాశాలు తక్కువ. కానీ ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ జగన్‌కు మంచి ఆయుధం. బడ్జెట్‌పై మీడియాలో మాట్లాడటం కంటే.. అసెంబ్లీలో మాట్లాడటమే మంచిది. సభ లోపల అవకాశం లేకపోతే.. మీడియా పాయింట్ దగ్గర అయినా మాట్లాడొచ్చు. కానీ ఆయన ఆ పని చేయలేదు. సంక్రాంతి నుంచే ప్రజలోకి వస్తానన్నారు. ఇప్పటికీ రాలేదు. అటు మున్సిపాలిటీల్లో టీడీపీ ఆధిపత్యం పెరుగుతోంది. మా పార్టీ కేడర్‌లో నమ్మకం సన్నగిల్లుతోంది. కేవలం జగన్‌పై అభిమానం ఉన్నవారే పార్టీలో ఉన్నారు. ఇకనైనా వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత జగన్‌పై ఉంది' అని గుంటూరు జిల్లాకు చెందిన మాజీ ఎంపీ చెప్పారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

యర్రంరెడ్డి పిచ్చమ్మకు నివాళులర్పించిన మాజీ మంత్రి బాలినేని కుటుంబం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)

మాజీ రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి మాతృమూర్తి యర్రంరెడ్డి పిచ్చమ్మ సోమవారం స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డి, సతీమణి బాలినేని శచీదేవి, కుమారుడు బాలినేని ప్రణీత్‌రెడ్డిలు (తరువాయి 4లో...)

అర్జీదారులారా....అన్నం తిని వెళ్ళండి!

"మీకోసం" నిర్వహణలో కలెక్టర్ వినూత్న శైలి
అర్జీల పరిష్కారం, ప్రజలతో వ్యవహారంపై ప్రత్యేక దృష్టి
సమస్యలు విని, భరోసా ఇచ్చి
అన్నం పెట్టి పంపిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమం ' మీకోసం '. అదే స్ఫూర్తితో జిల్లాలో దీనిని మరింత ముందుకు తీసుకువెళ్తున్నారు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా. అర్జీల పరిష్కారంతోపాటు అర్జీదారులతో వ్యవహరించే తీరుపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఇప్పటికే ప్రతి సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు రాగిజావ, ఇతర స్నాక్స్ అందిస్తున్న అధికారులు.ఇప్పుడు భోజనం పెట్టేలా ఏర్పాట్లు చేశారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి వస్తున్న అర్జీదారులకు సమస్య

పరిష్కరిస్తామని భరోసా ఇస్తున్నారు జిల్లా కలెక్టర్. కలెక్టరేట్ ప్రాంగణంలోకి ప్రవేశించిన వారికి " మీ సమస్య చెప్పండి... అర్జీ రాస్తాం" అంటూ వారిని కూర్చోబెట్టి మాట్లాడటం దగ్గర నుంచి సంబంధిత శాఖ ఉన్నతాధికారుల వద్దకు, తరువాత కలెక్టరు వద్దకు వారిని తీసుకు వెళ్లేలా ప్రత్యేక

సిబ్బందిని ఇప్పటికే నియమించారు. ఇందులో భాగంగా వారి వంతు వచ్చే వరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెంట్‌లో కూర్చోబెట్టి మచి నీరు, బిస్కెట్లు , రాగిజావ వంటివి అందిస్తున్నారు. అయితే సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి వస్తున్న ప్రజలు ఆకలితో ఇబ్బంది పడకుండా వీటికి అదనంగా మంచి భోజనం పెట్టించాలని కలెక్టరు నిర్ణయం తీసుకున్నారు.

భరోసాతో వీడ్కోలు..

ప్రజలు చెప్తున్న సమస్యలను తెలుసుకుంటున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చి పంపిస్తున్నారు. అంత మాత్రమే కాదు.. "మీ కోసం" కార్యక్రమం మధ్యాహ్నం సుమారు 3 గంటల వరకు కొనసాగుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ పరిస్థితులన్నింటినీ పరిగణనలోకి తీసుకుని అర్జీదార్లకు భోజనం పెట్టేలా అన్నక్యాంటీన్ నిర్వాహకులతో చర్చించారు. ఈ క్రమంలోనే సోమవారం నుంచి అర్జీదారులకు కలెక్టరేట్‌లో భోజన సదుపాయాన్ని కల్పించారు. ఏకంగా కలెక్టరు తో పాటు జాయింట్ కలెక్టరు ఆర్ గోపాలకృష్ణ, డీఆర్‌వో బి చిన ఓబులేసు స్వయంగా అర్జీదారులకు భోజనం వడ్డించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇక నుంచి ప్రతి సోమవారం 500 మందికి భోజనం పెట్టేలా చర్యలు చేపట్టారు. కలెక్టరు తీసుకున్న ఈ నిర్ణయంపై అర్జీదారులు హర్షం వ్యక్తం చేసారు.

సహేతుకంగా పరిష్కరించాలి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో వచ్చే ఆర్జీల పై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం నిర్వహించిన "మీ కోసం" కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఆర్.గోపాలకృష్ణ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించాలని స్పష్టం చేసారు. "మీ కోసం" కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు సహేతుక, శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నందున ప్రతి ఒక్క అర్జీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులకు దిశానిర్దేశం చేసారు. వచ్చిన ఆర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని ఆమె ఆదేశించారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్‌లైన్‌లో వచ్చిన వినతులను చూడాలని ఆమె చెప్పారు. సాంకేతిక సమస్యల వలన క్షేత్రస్థాయిలో పరిష్కరించలేని అర్జీలు వస్తే ఆ విషయాన్ని ప్రజలకు అప్పుడే స్పష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో బి.చిన ఓబులేసు, డిప్యూటీ కలెక్టర్లు జాన్సన్, పార్థసారథి, వరకుమార్, విజయజ్యోతి, కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ముళ్ళ పొదల్లో పురతన వినాయక విగ్రహం

పట్టించుకోని స్థానికులు
గొప్ప ప్రాశస్త్యం కలిగిన విగ్రహంగా సమాచారం
జాడలేని హైందవ సంఘాలు
విగ్రహాన్ని విచ్ఛిన్నం చేసిన గుర్తులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 17)

పొదిలి పట్టణంలోని స్థానిక చిన్న బస్టాండ్ బ్రహ్మానందం రైస్ మిల్‌కు వెళ్ళే దారిలో ఒక ప్రైవేట్ స్థలంలో దిక్కు, మొక్కు లేకుండా ఆది దేవుడు, గణపతి రాతి విగ్రహం పడి ఉంది. స్థానికుల సమాచారం మేరకు గతంలో ఈ ప్రాంతం వినాయకగుంట గా ఉండేదని ఇక్కడ ఆకు తోటలు, పొలాలుండేవన్నారు. అప్పుడు నిత్యం ధూప దీప నైవేద్యాలుండేవని తెలిపారు. కాలక్రమేణ పొలాలు ఇండ్ల స్థలాలుగా మారడంతో విగ్రహాన్ని ఆలా వదిలేయడంతో గుప్తనిధుల అనుమానంతో దుండగులు వినాయకుని ఉదరాన్ని, చేతులను ధ్వసం చేసి ఉంటారనే ప్రచారం సాగుతోంది. ఆర్కియాలజి శాఖవారు లేక దేవదాయశాఖ వారు తక్షణమే ఈ విగ్రహాన్ని పరిశోధించాలని భక్తులు కోరుతున్నారు. ఇప్పటికైన అధికారులు, స్థానికులు, హైందవ సంఘాలు స్పందించి ఆ విగ్రహన్ని బాగు చేసి పూజలు నిర్వహిస్తే గణనాథుని ఆశీస్సులు ఊరికి లభిస్తాయని భక్తులు కోరుతున్నారు.

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం గట్టి భద్రత మధ్య ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. రెగ్యులర్ పరీక్షలు 183 కేంద్రాలలో, (తరువాయి 4లో...)

ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాతృమూర్తికి నివాళులర్పించిన వైసీపీ నేతలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)

మాజీ రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి మాతృమూర్తి యర్రంరెడ్డి పిచ్చమ్మకు పలువురు వైసీపీ నేతలు సోమవారం ఒంగోలులోని ఆయన నివాసంలో ఘన నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి సతీమణి వైఎస్ విజయమ్మ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఆదిములపు సురేష్, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, ప్రకాశం జిల్లా వైసీపీ మాజీ జిల్లా అధ్యక్షుడు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, మాజీ మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు ఆయన కుమారుడు అన్నా కృష్ణ చైతన్య, తదితరులు పాల్గొని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. (తరువాయి 4లో...)

ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాతృమూర్తికి నివాళులర్పించిన వైసీపీ నేతలు

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు 23 కేంద్రాల్లో జరిగాయి. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అధికారులు కల్పించారు. ఒంగోలులోని రామ్ నగర్ లో ఉన్న మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్ష కేంద్రంలోని ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

యర్రంరెడ్డి పిచ్చమ్మకు నివాళులర్పించిన మాజీ మంత్రి బాలినేని కుటుంబం

హుటాహుటిన హైదరాబాద్ నుంచి ఒంగోలు చేరుకున్నారు. అనంతరం మాజీ రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి నివాసంలో ఉంచిన ఆమె మృతదేహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

సంకల్ప్ - మెగా జాబ్ మేళా కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన శ్రీ హర్షిని డిగ్రీ కాలేజ్, ఒంగోలులో 50 కు పైగా బహుళ జాతీయ కంపెనీలతో నిర్వహించబోతున్న సంకల్ప్ – మెగా జాబ్ మేళా కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని ఒంగోలు నియోజక వర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ప్రకాశం జిల్లా యువతకు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం, సీడ్ ఆఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన 50కు పైగా బహుళ జాతీయ కంపెనీలతో శ్రీ హర్షిని డిగ్రీ కాలేజ్ ఒంగోలు నందు సంకల్ప్ – మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంనకు ఒంగోలు నియోజకవర్గం, జిల్లాలోని పదవ తరగతి నుంచి పీజీ వరకు చదివిన 18 ఏళ్ల నుంచి 30 సంవత్సరాలు మధ్య గల నిరుద్యోగ, యువతీ యువకులు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నెలకు జీతం 12,000 నుంచి 35,000 వరకు ఇవ్వబడుతుందని, అదేవిధంగా జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా క్రింద తెలుపబడిన వెబ్సైట్ లింక్ నందు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జయ రవితేజ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జే రవితేజ యాదవ్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, ఏపీఎస్ఎస్‌డీసీ ఎం శ్రీను, ఏడీఎస్‌డీవో, ఏపీఎస్ఎస్‌డీసీ షేక్ ఈస్ భాష, ప్లేస్మెంట్ ఆఫీసర్, ఏపీఎస్ఎస్‌డీసీ ఈ శ్రీనివాసచారి, హెచ్ఆర్ అండ్ ఎంఐఎస్, ఏపీఎస్ఎస్‌డీసీ, కె సాయిప్రణీత్, ఎన్టీవో తదితరులు పాల్గొన్నారు. ఈ విద్యాసాగర్ 7989244381, ఎస్‌కే బాషా 9963005209ను సంప్రదించాలని కోరారు.

చిత్తశుద్ధితో పనిచేయండి

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)
ప్రభుత్వ సర్వీసులో చేరిన వారు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. కారుణ్య కోటాలో అర్హులైన 38 మందికి సోమవారం గ్రీవెన్స్ హాలు ఆమె నియామక పత్రాలను అందించారు. ప్రభుత్వ సర్వీస్‌లోకి వస్తున్నందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. వృత్తిపరమైన నైపుణ్యం పెంచుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, డిఆర్ఓ బి చిన ఓబులేసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డ్రోన్ వినియోగం పై ప్రత్యేక శిక్షణ

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 17)
కొండపి సర్కిల్ పరిధిలో ఉన్న సబ్ ఇన్స్పెక్టర్లకు, సిబ్బందికి డ్రోన్ వినియోగం మీద ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. కొండపి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి సోమశేఖర్ ఎస్ఐలు, సిబ్బందికి డ్రోన్‌ను ఎలా ఉపయోగించాలి అనే దానిపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. డ్రోన్ వల్ల అసంఘిక కార్యక్రమాలను నివారించడం, ట్రాఫిక్‌ను రెగ్యులేట్ చేయడం, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి అనుమానాస్పద ప్రదేశాలను చెక్ చేయడము, వ్యక్తుల మీద మెగాపెట్టడము మొదలు చర్యలను చేయవచ్చని తెలిపారు. సర్కిల్ పరిధిలోని ఎస్ఐలకు, సిబ్బందికి కచ్చితంగా డ్రోన్ వినియోగించడంలో తర్ఫీదు కలిగి ఉండాలని చెప్పి తెలిపారు.

పదోన్నతి పొందిన ఏ.యన్.యమ్ గ్రేడ్ 3 అభ్యర్థులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)
జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖాధికారి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలో సెక్రెటరియేట్‌లో పనిచేయుచున్న ఏ.యన్.యమ గ్రేడ్ 3 లకు బహుళార్థ సాధక ఆరోగ్య కార్యకర్త (మహిళ)గా పదోన్నతికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఛాంబర్ నందు పదోన్నతి కమిటీ చెర్మన్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు, జడ్పీ సిఈఓ యుగంధర్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ల నాయుడు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అభ్యర్థులకు కౌన్సిలింగ్ ద్వారా ఏ.యన్.యమ గ్రేడ్–3గా పదోన్నతి కల్పించి వివిధ స్థానాలకు ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సెక్రెటరియేట్‌లో పనిచేయుచున్న 210 మందికి ఏ.యన్.యమ్ గ్రేడ్ 3 గా పదోన్నతి కల్పించారు. పదోన్నతి పొందిన ఏ.యన్.యమ్ గ్రేడ్ 3 అభ్యర్థులు వెంటనే వారికీ కేటాయించిన స్థానములలో విధులకు హాజరు కావాలని ఆదేశించారు. పదోన్నతి పొందిన ఏ.యన్.యమ్ గ్రేడ్–3 అభ్యర్థులు వారి నూతన స్థానాల్లో అని జాతీయ ఆరోగ్య కార్యక్రమముల లక్ష్యములను సకాలంలో సాధించవలెనని విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని ప్రభుత్వం వారు నిర్దేశించిన ఉద్యోగ నిబంధనల ప్రకారం పనిచేయవలేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ పరిపాలన అధికారి, రాజేష్ సూపరింటెండెంట్, రాజేశ్వరి సీనియర్ సహాయకులు పోలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు రిమ్స్ హాస్పిటల్లో మంచినీటి సౌకర్యం కల్పించాలి

సిపిఎం నగర కమిటీ డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)
ఒంగోలు రిమ్స్ హాస్పటల్లో రోగులకు వారి హాజరు పట్టిక, మంచినీటి వసతి కల్పించాలంటూ సిపిఎం డిమాండ్ చేసింది. స్థానిక సమస్యల పై ప్రసార యాత్ర రిమ్స్ హాస్పటల్‌ను సందర్శించడం జరిగింది. ఓపి క్యాజువాలిటీ, బెడ్స్, ఏఆర్టి సెంటర్, తల్లి, పిల్లల వైద్య విభాగం, పారిశుద్ధ్యం సెక్యూరిటీ.. స్టాఫ్, డాక్టర్స్ సిబ్బందిని కలిసి తమ సమస్యను చర్చించడం జరిగింది. మంచినీళ్లు సక్రమంగా రావడం లేదని, బాత్రూమ్స్ దుర్వాసన వస్తున్నాయని వాటర్ సమస్య పేషెంట్ తరపున ఉన్నవారికి కాన్పుల గదులు ఐసీయూ సెంటర్ వరండాలోనే వాడుకుంటున్నారు. వాళ్లకు షెడ్యూలు నిర్మించాలని, వసతి కల్పించాలని బాధితులు తెలిపారు. వరండాలో. ఫ్యానులు లేనందున దోమలు. కుట్టి.. రోగాల బారిన పడుతున్నారు. క్యాజువాలిటీలో సిబ్బంది సంఖ్యను పెంచాలన్నారు. ప్రస్తుతం ఇద్దరు ఉన్నారు. కనీసం నలుగురు అవసరమని పేర్కొన్నారు. ఏఆర్టి సెంటర్లో.. డాక్టర్స్ సిబ్బంది ,రోగులకు కలిపి ఒకే బాత్ రూమ్స్ వాడుకుంటున్నారు.. సిబ్బందికి. విడిగా బాత్రూమ్స్. కట్టించాలన్నారు. హాస్టల్స్ లో డోర్స్ రిపేర్ లో ఉన్నాయి. ఓపి దగ్గర ఆధార్ కార్డు లింక్.. చేయటంలో గంటల తరబడి. ఓపీలు. రాస్తున్నారు. ఆస్పత్రుల్లో వాడే శానిటైజర్స్. వ్యర్థ పదార్థాలు వెంటనే తొలగించాలని అన్నారు. ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలని అన్నారు. నగరంలో బైపాస్ రోడ్డు మస్తాన్ దర్గా సెంటర్ భవన నిర్మాణ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చిన్నగంజం నుండి ఉదయం నాలుగు గంటలకు బయలుదేరి ఒంగోలు వచ్చి పని కోసం వెదురు చూస్తున్నారు. 10 గంటల తర్వాత పని లేకపోతే ఇంటికి తిరిగి వెళుతున్నారు. నెలకు పది రోజులు కూడా పని రావటం లేదా అని అన్నారు. ఇసుక దొరక్క బీచ్ ఇసుక దొరకటం లేదన్నారు వారికి పని అయినా కల్పించాలి తిండైనా పెట్టాలని ప్రజా చైతన్యం బృందవంద ఆవేదన వ్యక్తం చేశారు. రాజు స్వగృహకల్ప సందర్శించారు. రోడ్లు మురుగ కాలువలు నిర్మించాలన్నారు. పిల్లల పార్కులు ఆడుకునే వస్తువులు విరిగిపోయి ఉన్నాయి. అక్కడ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి.. చీకటి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు పి.కల్పన కే రమాదేవి, నగర కార్యదర్శి సభ్యులు జీ రమేష్, తంబి శ్రీనివాసులు ,నగర నాయకులు టి మహేష్, సీనియర్ నాయకులు పి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

వెలిగొండ ప్రాజెక్టుకు 1500 కోట్ల పైన నిధులు కేటాయించాలి

సిపిఎం ప్రజా చైతన్య జీపు యాత్ర ప్రచారంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)
2026 వరద సీజన్ నాటికి నీరు విడుదల చేయాలంటే ఈ బడ్జెట్లో తప్పనిసరిగా 1500 కోట్ల రూపాయలు పైగా బడ్జెట్‌ను వెలిగొండ ప్రాజెక్టుకు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ నెల 20వ తేదీన గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ గత నాలుగు రోజులుగా మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లో జీపు యాత్ర సాగుతుంది. అందులో భాగంగా ఈరోజు మార్కాపురం పట్టణంలో జీపు యాత్ర నిర్వహించడం జరిగింది. మార్కాపురం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సెంటర్లో జీపు యాత్రను ఉద్దేశించి వారు మాట్లాడారు. బడ్జెట్ సమావేశాలు 24 తేదీతో ముగిస్తున్నాయని, వెలుగొండ ప్రాజెక్టుకు కేటాయించిన అతి స్వల్పమైన 359 కోట్ల రూపాయలు కేటాయించడం సరికాద న్నారు .వెలుగొండ పరివాహక ప్రాంతంలోని అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఈ బడ్జెట్ పై కనీసం పెదవి విపకపోవడం వెలుగొండ ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమై విమర్శిం చారు. మార్కాపురం మెడికల్ కళాశాలను అర్ధనంతరంగా నిలిపివేయడం, డాక్టర్లు బదిలీ చేయడం వల్ల మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రి నిరుపయోగంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ఆధీనంలోనే మెడికల్ కళాశాలను నిర్మించాలని, ప్రైవేట్ మెడికల్ కళాశాల వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని, వైద్యం అత్యంత ఖరీదైన వస్తువుగా ప్రైవేట్ యాజమాన్యం నిర్వహిస్తుందని అన్నారు. అదేవిధంగా ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురం జిల్లా చేసి మరలా మార్కాపురంలో అడుగు పెడతానని, గెలిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు స్వయంగా ప్రకటించినా కూడా తమ వాగ్దానాన్ని నెరవేర్చకపోవడం, దాటవేయడం మార్కాపురం జిల్లా పట్ల కూడా తెలుగుదేశం వైఖరి అర్థమవుతుందని అన్నారు. ఈనెల అనగా మార్చి 20 తేదీన మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు నిరసన కార్యక్రమాన్ని మార్కాపురం పట్టణం, మరియు పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ జీపు జాత కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి కె యం రఫీ, సిపిఎం నాయకులు పందిటి రూబేను, గుంటూరు కొండయ్య, కట్టా సుబ్బారావు, నిర్వా సితులు వెంకటేశ్వర్లు, బాల పిచ్చయ్య అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పలు రైల్వే ప్రాజెక్టుల పై పార్లమెంటులో మాట్లాడిన మాగుంట

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)
పార్లమెంటులో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుచూ 1.26 వేల కిలో మీటర్ల రైల్వే లైన్లతో ప్రపంచంలోనే అగ్రగామిగా భారతదేశం అతి పెద్ది రైల్వే నెట్ వర్క్ కలుగుటకు కృషి చేస్తున్న మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2047 విజన్‌తో రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యంగా విశాఖపట్నం రైల్వే జోన్, అమరావతి రైల్వేలైన్ తదితర రైల్వే ప్రాజెక్టులకు 89 వేల కోట్లతో 5,560 కిలో మీటర్ల మేర సాదించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఒంగోలు పార్లమెంటు పరిదిలో అమృత్ భారత్ క్రింద గుంటూరు డివిజన్‌లో 4 స్టేషన్లు, విజయవాడ డివిజన్‌లో 2 స్టేషన్లను ఆధునీకరణ పనులు వేగవంతం చేసి పూర్తిచేయాలని, నడికుడి – శ్రీ కాళహస్తి రైల్వే లైన్ కనిగిరి వరకు పూర్తయినందున హైదరాబాదు నుండి కనిగిరి వరకు డెమో రైళ్ళను నడపాలని, కోవిడ్ సమయంలో నిలుపుదల చేసిన రైళ్లను అన్ని స్టేషన్లలో నిలుపుదలచేయాలని, అన్ని రైళ్ళలో జనరల్ బోగీలు తక్కువగా వుండి సాధారణ ప్రజలు పడు ఇబ్బందులు తొలగించుటకు అన్ని రైళ్ళలో జనరల్ బోగీలు పెంచాలని, ఒంగోలు–దొనకొండ, మార్కాపురం–శ్రీశైలం నూతన రైలు మార్గాలను నిర్మించాలని, అన్ని రైళ్ళ భోగీలను ఆధునీకరించాలని, అన్ని రైల్వే కార్యక్రమాలకు సంబంధిత పార్లమెంటు సభ్యులను విధిగా ఆహ్వానించాలని కోరారు.

తహసీల్దాను కలిసిన పలువురు నాయకులు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 17)
మండల కేంద్రమైన ఉలవపాడు రెవెన్యూ కార్యాలయంలో నూతనంగా నియమితులైన తహసీల్దార్ టి వెంకటేశ్వర్లును సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చంతో శుభాకాంక్షలు తెలిపారు ఉలవపాడు గ్రామపంచాయతీ 15వ వార్డు మెంబర్, మండల తెలుగు యువత అధ్యక్షుడు టి మాల్యాద్రి, మండల తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ దామతోటి రజనీ కుమార్‌లు, తదితరులు పాల్గొన్నారు.

అక్షయ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 17)
బాపట్ల పట్టణం గడియార స్తంభం వద్ద జనసేన పార్టీ నాయకులు కామిశెట్టి సాయిబాబు ఆధ్వర్యంలో అక్షయ హెల్పింగ్ హాండ్స్ చలివేంద్రాన్ని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మందపాటి ఆంధ్రేయ, కుట్టు బోయిన రమేష్, సబినేని కిషోర్, శాలెం, జనసేన పార్టీ నాయకులు పసుపులేటి మహేష్, వినోద్, కోకి నరేష్, ఒంగోలు రాఘవేంద్ర, డిగేలా అజయ్, షేక్ బాజీ, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, మార్చి 17)
తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట,తడ, దొరవారిసత్రం మండలాల్లో ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం ఎనిమిది గంటల నుంచి విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పోలీసులు హాల్ టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తున్నారు. సూళ్లూరుపేట,తడ, దొరవారిసత్రం మండలాలలో 9 పరీక్షా కేంద్రాలలో 1788 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారని మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. ప్రతి విద్యార్థి ఆహ్లాదకర వాతావరణంలో పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలియజేశారు.పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేసి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోకుండా ఎస్సీ వర్గీకరణ అమలు జరపండి

ఎస్సీ వర్గీకరణకు ఏ పీ క్యాబినెట్ ఆమోదంపై హర్షం

కొమ్ము సుజన్ మాదిగ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)
ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ త్వరలో అమలు చేసి రాష్ట్రంలో మాదిగ ఉపకులాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కోల్పోకుండా చూడాలని రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ కోరారు. సోమవారం ఒంగోలులోని ఎంఎస్‌పిఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ అంశం మీద చర్చించి త్వరలో అసెంబ్లీలో బిల్లు పెట్టాలని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని ఆయన తెలియజేశారు. మాదిగల మూడు దశాబ్దాల పోరాటంకు నారా చంద్రబాబు నాయుడు బాసటగా నిలిచారన్నారు. వర్గీకరణ చేస్తానని ఎన్నికల్లో వాగ్దానం ఇచ్చి ఏకసభ్య కమిషన్ నియమించి ఆ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు పెట్టి మాదిగల చిరకాల కోరిక తీర్చాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో మాదిగల పట్ల అలసత్వం ప్రదర్శించారన్నారు. గత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో కూడా వర్గీకరణ అంశాన్ని పదేపదే మాదిగలు అడుగుతున్నప్పటికీ దాటివేట దోరణి అవలంబించారని ఈనాటి వరకు కూడా వర్గీకరణ పై ఒక్క మాట మాట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలోనే మాదిగలు 2024 కులాల సమగ్ర సర్వే ప్రకారం ఒకే ఒక్క మాదిగ కులం 35 లక్షల 85 వేల 725 ఓట్లు గలిగి ఉన్నారని ఇంత సంఖ్య బలమున్న మాదిగల పట్ల వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఖరి నేటికీ స్పష్టం చేయకపోవడం దుర్మార్గం అన్నారు. ఆ పార్టీలో ఉన్న మాదిగలు పునారలోచించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు. సత్వరమే ఎస్సీ వర్గీకరణకు ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు పెట్టి ఆమోదించాలని కోరారు. అదేవిధంగా మార్చి ఆఖరి నాటికి ఆర్థిక సంవత్సరం ముగియ నున్నందున ఎస్సీలకు రావాల్సిన సబ్సిడీ రుణాలను త్వరగా విడుదల చేయాలని దీని ద్వారా మాదిగలు మాదిగ ఉపకులాలకు రాష్ట్ర ప్రభుత్వం మేలు చేసిన వారవుతారు అన్నారు. బీసీ కార్పొరేషన్ ,ఓసి కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ రుణాలను విడుదల చేసి ఎస్సీ కార్పొరేషన్ రుణాలను విడుదల చేయకపోవడం పట్ల ప్రభుత్వంలో ఉన్న మాదిగ ల ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి ద్రుష్టికి తీసుకువెళ్లి సత్వరమే ఈ ఆర్థిక సంవత్సరంలో రుణాలను విడుదల చేసే విధంగా చూడాలన్నారు లేకుంటే ఆ బడ్జెట్ మురిగిపోయే ప్రమాదం ఉందని దీని ద్వారా మాదిగలకు పూర్తిస్థాయిలో నష్టం వాటిల్లుతుందని సుజన్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జయ కుమార్ మాదిగ, విజయ్ మాదిగ, ప్రసాద్ మాదిగ, వంశీ మాదిగ, ఏసోబు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు మోదడుగు వెంకటేశ్వర్లు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 17)
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి కందుకూరు నియోజకవర్గ వాణిజ్యవిభాగం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోదడుగు వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఉండవల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఒక యుగ పురుషుడిని కొనియాడారు పొట్టి శ్రీరాములు 58 రోజులు నిరాహార దీక్ష చేసినందుకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రాజధానిలో 58 అడుగుల శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహము నెలకొల్పుతానని, పొట్టి శ్రీరాములు సొంత గ్రామమైన అప్పటి నెల్లూరు జిల్లా ఉన్నటువంటి గ్రామంలో ఆయన సొంత ఇంటిని మ్యూజియంగా తయారు చేస్తానని చెప్పినారు. కనుక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఎప్పుడూ అనునిత్యము వైశ్యులకు ఏ సమస్య వచ్చినా నేనున్నానని ముందుకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ దూండీ రాకేష్‌కి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావుకి కందుకూరు తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం తరపున కందుకూరు నియోజవర్గ ఆర్యవైశ్యుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు

తెలుగు వాణిజ్య విభాగం అధ్యక్షుడు దర్శి హరికృష్ణ

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 17)
పొట్టి శ్రీరాములు స్ఫూర్తి గుర్తుండి పోవటానికి, ఆయన పేరుతో జిల్లాని పెట్టింది తెలుగుదేశం ప్రభుత్వం అని తెలుగు వాణిజ్య విభాగం అధ్యక్షుడు దర్శి హరికృష్ణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిన్న ఆయన నివాసం ఉండవల్లిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 124 జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ అమరజీవి పొట్టి శ్రీరాములుకి 58 రోజుల దీక్షకు గుర్తుగా, రాజధానిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేస్తానని అది కూడా సంవత్సరం లోపల విగ్రహాన్ని పూర్తి చేస్తామని, ఒక పార్క్ కూడా ఏర్పాటు చేస్తామని(స్మృతి వనం) 124వ జయంతి సందర్భంగా ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబు ఆదివారం చెప్పడం జరిగిందన్నారు. నెల్లూరు జిల్లాలోని పొట్టి శ్రీరాములు స్వగ్రామం పడమటి పల్లెలో ఆయన నివాసాన్ని స్మారకం మ్యూజియం చేస్తాను, అని మరియు ఆ గ్రామాన్ని ఆధునిక వసతులతో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తామని, అక్కడ హై స్కూల్ భవనాన్ని పునర్ నిర్మిస్తానని, చెప్పడం జరిగిందన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఒక చరిత్ర .అందరికీ స్ఫూర్తిదాయకం కావాలి అన్న సీఎం చంద్రబాబు నిర్ణయానికి మా ఆర్య వైశ్య ముద్దుబిడ్డ పొట్టి శ్రీరాములు స్మృతికి చరిత్రలో గుర్తుండిపోయే విధంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొన్న నిర్ణయానికి నెల్లూరు పార్లమెంట్ తెలుగు వాణిజ్య విభాగం తరపున ఆర్యవైశ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదములు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం కార్యదర్శి గ్రంధి శ్రీధర్ , తెలుగు యువత అధికార ప్రతినిధి వేమా హజరత్ కుమార్ శెట్టి ,44వ డివిజన్ యూనిట్ ఇన్చార్జి వై రమేష్ బాబు పాల్గొన్నారు.

మిట్టపాలెం సమస్యలు పట్టవా సారు..?

సాగర్ నీరందక ఏడాది ఆంబులెన్స్‌కు కూడా దారి కరువు పట్టించుకోని పాలకులు

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, మార్చి 17)
సాగర్ నీళ్లు చూడక సంవత్సరం కాలం అయింది. గ్రామ రహదారులు అడ్డంగా పెండింగ్ బ్రిడ్జిలు , అంబులెన్స్‌కు దొరకని దారి, రోడ్డుపై డ్రైనేజీ నీరు, ప్రమాదంలో విద్యార్థిని, విద్యార్థులు వెరసి విన్నవించుకున్నా పాలకులు స్పందించలేదు. ఇది హనుమంతునిపాడు మండలం మిట్టపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని మిట్టపాలెం కంచర్ల వారి పల్లె గ్రామ దళితవాడ దుస్థితి. కంభం రోడ్డు నుంచి గత ఎనిమిది సంవత్సరాల క్రితం గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సుమారు మూడు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు కాగా ఎన్నికల సమయంలో రోడ్డుకు చిప్స్ తోలి వదిలేయడంతో నిరంతరం టూవీలర్లు స్లిప్పయి పడిపోతూ ప్రమాదాలకు గురవు తున్నారు. ఇదే రోడ్డులో పెద్దవాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం పిల్లర్లు వేసి వదిలేయడంతో నడివాగులో నడుము లోతు నీళ్లలో సరైన దారి కనపడక రాకపోకలకు నిరంతరం అంతరాయం ఏర్పడుతుంది వర్షాకాలంలో ఈ దారిలో ప్రయాణించాలంటే అరిచేతిలో ప్రాణం పెట్టుకోవాల్సిందేనని సిపిఎం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజా చైతన్య ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈరోజు మిట్టపాలెంను పరిశీలించిన వీరు మాట్లాడుతూ సాకిరాల నుంచి మిట్టపాలెం వచ్చు రోడ్డులో మంగమ్మ వాగు పై బ్రిడ్జి నిర్మాణంకు బెడ్డు వేసి వదిలేయడంతో కనీసం ఆటో కూడా పోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రామంలో ఉన్న విద్యార్థిని, విద్యార్థులు పాఠశాలకు రావాలంటే వాగు దాటి రావలసి వస్తుందని వర్షాకాలంలో పిల్లలు చదువులకు స్వస్తి చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ రెండు బ్రిడ్జిలు నిర్మాణ క్రమంలో పురుక్రయం ద్వారా గుంతలు తీయడంతో సాగర్ పైపులైను పగిలిపోయి గత ఏడాది కాలం నుండి సాగర్ నీళ్లు గ్రామానికి సరఫరా ఆగిపోయిందన్నారు. గ్రామంలో డిప్ బోర్డ్ ద్వారా సరఫరా చేయాల్సిన నీళ్లు సైతం అందుబాటులో లేవన్నారు గ్రామంలోకి ఆటోలు ప్రయాణం చేయాలంటే నరకం చూడాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం పరిచినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బ్రిడ్జిలను పూర్తి చేసి సరైన రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసి సాగర్ పైపులైను పునర్ధరించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్యబోయిన చిన్న సుబ్బరాయుడు, మాజీ సర్పంచ్ మాసపోగు చంద్రయ్య, చావలి కొండరాజు, మేడబోయిన తిరుపతయ్య, అంపపతిని రమణయ్య, వెంకటేశ్వర్లు, వెంకట్రావు, శ్యామల, శ్రీను, గుడిపాటి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలకు ప్రమోషన్ ఇస్తూ కౌన్సిలింగ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)
సోమవారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఏఎన్ఎం కౌన్సిలింగ్, గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ 2 కి ప్రమోషన్ ఇస్తూ కౌన్సిలింగ్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అన్ని జిల్లాల, డీఎంహెచ్‌వో కార్యాలయంలో జరిగాయి. రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణ బాబు ఆదేశానుసారం (ఏపీ పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్‌జీ నం.31 94) వారి రిఫరెన్స్ ద్వారా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా కౌన్సిలింగ్ జరిగింది. దానిలోని భాగంగా ప్రకాశం జిల్లా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఈరోజు జరిగిన కౌన్సిలింగ్లో ఎంపీహెచ్‌వో(ఎఫ్) 210 మందికి బదిలీలు జరిగాయి.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ వెంకటేశ్వర్లు వినూత్నమైన రీతిలో ఎవరికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా మహిళలకు ప్రత్యేకమైన ప్రాధాన్యతనిస్తూ జిల్లా శాఖ కార్యాలయంలో కౌన్సిలింగ్ జరగటం శోభ పరిమాణమన్నారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కౌన్సిలింగ్ జరిపించిన, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఏఓ జి గీతాంజలి, కౌన్సిలింగ్‌కు వచ్చిన జిల్లా అధికారులకు నగర కమిషనర్ వెంకటేశ్వర్లుకు యూనియన్ నేతలు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ధన్యవాదాలు తెలియజేసిన వారిలో ఏపీ పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 3194 జిల్లా అధ్యక్షుడు వీవీ కృష్ణారావు, రాష్ట్ర జాయింట్ జనరల్ సెక్రెటరీ శేషు బాబు, ఆర్ ప్రసాద్, డీవీ శ్రీనివాసరావు, కేవీ కృష్ణారెడ్డి, బి పద్మ, అందరి సహకారంతో యూనియన్‌కు సంబంధించిన వారందరూ కలిసి కౌన్సిలింగ్ సజావుగా జరిగే విధంగా సహకరించారన్నారు.

గ్రామాల్లో ప్రభుత్వ వైద్యం నాస్తి వైద్య అధికారుల నిర్లక్ష్యంతో ప్రబలుతున్న విషజ్వరాలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 17)
మండలంలో ప్రభుత్వ వైద్య అధికారుల నిర్లక్ష్యంతో గ్రామగ్రామాన విషజ్వరాలు ప్రబలుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం. రమేష్ అన్నారు. సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మండలంలోని కుంచేపల్లి ఎస్సీ కాలనీ సందర్శించారు. ఇటీవల యస్. సి.కాలనీలోని ప్రజలు చికెన్ గున్యా, మలేరియా, టైఫాయిడ్ తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో ఈ విషయాన్ని తెలిసిన అధికారులు మొక్కుబడిగా వైద్య శిబిరం నిర్వహించే చేతులు దులుపుకున్నారని విమర్శించారు.
ఇటీవల కుంచేపల్లిలో ఒక మహిళకు వైద్యం విషయంలో 108 సిబ్బంది వ్యవహరించిన తీరు చాలా అభ్యంతరకరంగా ఉందన్నారు. మహిళ కదలని పరిస్థితిలో తీవ్ర అవస్థ పడుతున్న ఆమెను 108లో తీసుకెళ్లేందుకు వాహనాన్ని కనీసం ఇంటి వద్ద కూడా రాకుండా డ్రైవర్ ప్రవర్తించిన తీరు వారి సేవలో నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ వైధ్యులు, సిబ్బంది నిర్లక్ష్యంతో విధిలేని పరిస్థితులలో ప్రైవేట్ వైద్యుల వద్ద చికిత్స చేయించుకుంటున్నారన్నారు. ఒక్కో కుటుంబం వైధ్యం కోసం లకషయాబైవేల రూపాయల వరకు ఖర్చుచేస్తున్నారు. రోగులకు స్వాంతన చేకూర్చాల్సిన ఉప్పల పాడు ప్రభుత్వ వైద్యాధికారి చాలా అసభ్యకరంగా మాట్లాడుతూ అవమానపరచడం వైద్య వృత్తికే సిగ్గుచేటు అన్నారు. ప్రజల పాలిట దేవుళ్ళగా భావించే వైద్య వృత్తిలో ఉన్న ప్రభుత్వవైధ్యులు ఇలా నిర్లక్ష్యంగా ప్రవర్తించడం ఏమటని రమేష్ ప్రశ్నించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహి స్తుస్తున్న అధికారులను సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ గ్రామాన వైధ్యశిభిరాలు నిర్వహించడంతో పాటు ముందుగా ప్రజలకు తగు సూచనలు చేసి వ్యాధుల బారీన పడకుండా అప్రమత్తంచేయాలన్నారు. గ్రామాలలో ఎక్కడా సరైన డ్రైనేజీ సౌకర్యాలులేవని, ఉన్న పారిశుధ్యనిర్వహణ లోపంతో విషజ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. పారిశుధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు చెల్లించకపోవడంతో సరిగా పని జరగక పారిశుధ్యం లోపించటం కొట్టోచ్చినట్లు కనపడుతుందన్నారు. ఈ పర్యటనలో సిపియం పొదిలి ప్రాంతీయ కమిటీ కన్వినర్ పి బాలనర్సయ్య, నాయకులు ఏ శ్రీనివాసరావు, ఆర్ శ్రీనివాసరావు, యన్ వెంకటేశ్వరెడ్డిలు పాల్గొన్నారు..

కిలో పొగాకు గరిష్ట ధర రూ.280

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 17)
మండలంలోని చోట పాలెం గ్రామం నుంచి సోమవారం వేలం కేంద్రానికి మొత్తం 181 బేళ్లు తీసుకొని రాగా గరిష్ట ధర 280 పలుకగా కనిష్ట ధర 266 పలికింది. సరాసరి ధర 277. 81 పలికింది. 141 బేళ్లు కొనుగోలు చేయగా, 8 బేళ్లు తిరస్కరించారు.

ఎమ్మెల్సీ పర్వతరెడ్డి ఎమ్మెల్సీగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యకర్తలు సంబరాలు

కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చి వేడుకలు చేసుకున్న నాయకులు, కార్యకర్తలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 17)
నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో వైసీపీ సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అఖండ విజయం సాధించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు,మిత్రులు అభిమానులు, కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు బాణసంచ పేల్చి సంబరాలు జరుపుకున్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాకతో కార్యాలయం వైసీపీ నగర కిక్కిరిసింది. కార్యకర్తల సందడి తోపార్టీ పరిసర ప్రాంతాలన్ని కోలాహాలంగా మారాయి. పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి అంచలంచెలుగా ఎదిగి విద్యాసంస్థలు స్థాపించినేడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అద్భుతమైన సేవలం దిస్తున్నారని వారు తెలిపారు. ఎమ్మెల్సీగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గెలుపు ఒక చరిత్ర అని పేర్కొన్నారు. నెల్లూరు రెడ్ క్రాస్ చైర్మన్‌గా పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సేవలందిస్తూ నెల్లూరు రెడ్ క్రాస్‌కు దేశ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారని తెలిపారు. పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఏ రంగంలో అడుగుపెట్టిన ఆ రంగానికి వన్నె తెచ్చే విధంగా ఆయన సేవలందిస్తున్నారని కొనియడారు. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సేవలను మెచ్చివైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ బాధ్యతలు అప్పగించారని తెలిపారు. సిటీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచిఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రజల పట్ల ఆయన చూపుతున్న ఆదరణకు ప్రజల్లో ఎనలేని అభిమానం సంపాదించుకున్నారని తెలిపారు . సిటీ ఇన్చార్జిగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సారధ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపూర్వ వైభవం సంతరించుకోవడం ఖాయమని తెలిపారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సారథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా తామంతా పనిచేసిమళ్లీ ఈ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటామన్నారు.

ప్రజా ఫిర్యాదులకు ప్రాముఖ్యత ఇవ్వాలి

సకాలంలో సమస్యలు పరిష్కరించాలి

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

పోలీస్ గ్రీవెన్స్‌కు 85 ఫిర్యాదులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)
ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించుటకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సమగ్రంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. జిల్లా ఎస్పీ ఆయా పోలీస్ స్టేషన్‌ల సంబంధిత అధికారులతో తక్షణమే ఫోన్ కాల్ ద్వారా మాట్లాడి చట్టపరిధిలో సత్వర చర్యలు తీసుకోవాలని, అలాగే ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై కూడా నివేదిక ఇవ్వవలసిందిగా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, జాబ్ ఫ్రాడ్, కుంటుంబ సమస్యలు, చీటింగ్, ఇతర సమస్యల గురించి ప్రజా ఫిర్యాదులు వచ్చాయి.

ఫిర్యాదుల్లో కొన్ని.... తనకు ,ఆరుగురు వ్యక్తులకు సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి , మరో ఇద్దరు వారి వద్ద నుండి విడతల వారీగా 22 లక్షల రూపాయలు తీసుకొని ఉద్యోగం ఇప్పించకపోగా తీసుకున్నా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని ఒంగోలు, అన్నవరపాడు చెందిన వ్యక్తి ఫిర్యాదు చేశారు. తనకు ఒంగోలులో నిర్మిస్తున్న అపార్ట్మెంట్లో ప్లాటు అమ్ముతామని చెప్పి అడ్వాన్స్‌గా మొత్తం 21 లక్షల రూపాయలు ఒంగోలుకు చెందిన ఒక వ్యక్తి డబ్బులు తీసుకొని, తనకు రిజిస్ట్రేషన్ చేయకుండా మరొక వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేశారని, ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్నాడని ఒంగోలు, రామ్ నగర్ చెందిన ఒక మహిళ ఫిర్యాదు. తనకు చెందిన హ్యుందాయ్ వెర్నా కారును పేర్నమిట్ట చెందిన ఒక వ్యక్తికి అమ్మగా, తను లక్ష రూపాయలు ఇచ్చి మిగిలిన డబ్బులు ఈఎంఐ కడతానని ఒప్పుకొని కారు తీసుకోని వెళ్లి, డబ్బులు కట్టకుండా తప్పించుకొని తిరుగుతున్నాడని కరవది చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ యన్ శ్రీకాంత్ బాబు, మహిళ పియస్ సీఐ సుధాకర్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, మధుసూదనరావు, కమలాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య పనితీరు పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 17)
బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు ఈ రోజు ఉదయం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పర్యటించారు. జి. బి. సి.రోడ్డు నందు పారిశుధ్య పనితీరును పరిశీలించారు. పారిశుధ్య మెరుగుదలకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలను గురించి శానిటరీ ఇన్స్పెక్టర్లకు కొన్ని సూచనలు చేశారు. తాగునీటి సరఫరా గురించి అసిస్టెంట్ ఇంజనీర్ వారితో మాట్లాడారు. వార్డుల నందు ఎక్కడా కూడాను తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. లీకులను గుర్తించి వాటిని వెంటనే బాగు చేయాలన్నారు. దిగువ ప్రాంతాలకు ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా తప్పక నీటి సరఫరా చేయాలన్నారు. సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ పరిశీలించిన ఆయన క్యాంటీన్ పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. పదో తరగతి పరీక్షల ప్రారంభం సందర్భంగా స్థానిక పురపాలక సంఘ ఉన్నత పాఠశాలను పరిశీలించిన ఆయన పారిశుధ్య పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. 5 వ సచివాలయ పరిధిలోని యాదవ పాలెం నందు ప్రత్యేక పారిశుధ్య పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. డ్రైనేజీలలో పూడికతీత పనులను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. దోమలు బెడద ఎక్కువగా ఉన్నందున వార్డుల నందు ప్రతిరోజు ఫాగ్గింగ్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఈ పర్యటనలో వారి వెంట అసిస్టెంట్ ఇంజనీర్ జి.ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్. కరుణా,పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

పీఆర్‌సీ కమీషన్ ఏర్పాటు చేయాలి ఐ ఆర్ ప్రకటించాలి

(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, మార్చి 17)
గతంలోని డిఆర్ బకాయిలు చెల్లించాలని, అవి తీస్కోకుండానే చాలా మంది మరణించారని, గత పిఆర్సీలో తగ్గించిన క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను పునరుద్ధరించాలని పెన్షనర్ల సంఘం అధ్యక్షులు చేగిరెడ్డి కోటారెడ్డి, కార్యదర్శి వెంకట రామయ్యలు సోమవారం మండల తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంప్లాయిస్ హెల్తు కార్డు పై ఎటువంటి ట్రీట్మెంట్ సక్రమంగా జలగడం లేదని, ప్రతి నెలా రూ.300 కటింగ్ జరుగుతున్నా ఏ విధమైన ప్రయజనాలు లేవన్నారు. అన్నీ సక్రమంగా లబ్ది చేకూరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ట్రెజరర్ మాధవ కృష్ణ, జిల్లా కార్యదర్శి సుబ్బారావు ఆధ్వర్యంలో దాదాపు 22 మంది విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

బెరం పార్క్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

ముఖ్యమంత్రి పర్యటనకు ముందు పున్నమి ఘాట్ పరిసరాల శుభ్రతకు ఏపీటీడీసీ చైర్మన్ ఆదేశాలు

(షణ్ముఖ వెలుగు, విజయవాడ, మార్చి 17)
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 20వ తేదీ విజయవాడ పర్యటన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ పున్నమి ఘాట్‌లోని బెరం పార్క్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. డాక్టర్ బాలాజీ మాట్లాడుతూ, "పర్యాటక ప్రాంతాలు శుభ్రంగా, ఆకర్షణీయంగా ఉండాలి. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బెరంపార్క్ ప్రాంతం విజయవాడ అందాలను ప్రతిబింబించేలా మెరుగుపరచాలి" అని తెలిపారు. ఈ నేపథ్యంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను వేగవంతం చేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, పూల మొక్కలు నాటడం, కొత్త బెంచీలు ఏర్పాటు చేయడం, ప్రత్యేక లైటింగ్ సిస్టం మెరుగుపరచాలన్నారు. "పర్యాటక అభివృద్ధి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలకం. అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన విధంగా అన్ని పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయడం మన లక్ష్యం," అని డాక్టర్ బాలాజీ స్పష్టం చేశారు. అంతేగాక, భద్రతా ఏర్పాట్లు, రాకపోకల నియంత్రణ వంటి అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణిని కలిసిన కొండ్రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 17)
జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డిని నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు సోమవారం జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణిని జిల్లా పార్టీ కార్యాలయంలో కలిసి పలు అంశాలపైన చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ ఎంఎస్ఎమ్ఈ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, జిల్లా వైసీపీ ముస్లిం మైనారిటీ సెల్ నాయకులు షేక్ మొయినుద్దీన్ తదితరులు ఉన్నారు.

గ్రామ సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలను వేగవంతం చేయాలి

ఎంపీడీఓలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 17)
గ్రామ సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలను వేగవంతం చేయాలని ఎంపీడీఓలను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. గ్రామ సచివాలయాల ద్వారా నిర్వహించే పలు సర్వేలపై ఎంపీడీఓ లను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. సర్వేలను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, అంకితభావంతో పూర్తిచేసే విధంగా సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని ఆయన అన్నారు. సర్వేలను 100% త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అంగన్ వాడి సిబ్బంది, ఏఎన్ఎం ల సమన్వయంతో ఆరు సంవత్సరంలోపు ఉన్న పిల్లలకు ఆధార్ నమోదు చేయించాలని అన్నారు. సచివాలయ సిబ్బంది సెక్రటరీలతో సమన్వయంతో పని చేసే విధంగా చూడాలన్నారు. జనన ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో ఉన్నా కూడా ఆధార్ చేయించకపోవడం గల కారణాలపై ఆయన ఆరా తీశారు. వెనువెంటనే ఆధార్ నమోదుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ లను ఆయన ఆదేశించారు. పాఠశాలల తనిఖీల సర్వేలో ఎక్కువ మండలాలు తనిఖీ చేయుటలో వెనుకబడి ఉన్నాయని, ఆ సర్వేను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో ఐ వి ఆర్ ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై ఎంపిడిఓలకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. పింఛన్ పంపిణీలో ఐవీఆర్ఎస్ ద్వారా ఒక వెయ్యి 125 మంది లబ్ధిదారుల నుండి ప్రతికూలంగా ప్రజాభిప్రాయం వచ్చిందని ఆయన అన్నారు. ఈ ఫిర్యాదులను మండలాల వారీగా విభజించడం జరిగిందన్నారు. ఈ ఫిర్యాదులపై పర్యవేక్షణకు మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడమైనదని ఆయన తెలిపారు. అధికారులు ఇచ్చే నివేదికలను ఎంపీడీఓలు ఈ నెల 20వ తేదీలోపు అందజేయాలని అన్నారు. వాటి ఆధారంగా సిబ్బందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పింఛన్ పంపిణీలో సిబ్బంది అవినీతికి పాల్పడ్డారని తెలిసిన ఎడల వారిపై నిబంధన మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మండలాలలో సచివాలయ సిబ్బంది బయో మెట్రిక్ ద్వారా హాజరు వేయడం లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. సిబ్బంది అందరూ బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలని ఆయన అన్నారు. హాజరు నమోదులో జిల్లా వెనుకబడి ఉందని ఆయన తెలిపారు. ఏప్రిల్ మాసము నుండి జీతభత్యాలు బయోమెట్రిక్ హాజరు ఆధారంగా చెల్లించబడతాయని ఆయన తెలిపారు. సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా ఉదయం మరియు సాయంత్రం రెండు పూటలా బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలని ఆయన అన్నారు. జిల్లాలో ఉన్న విభిన్న ప్రతిభావంతులకు కావలసిన ఉపకరణాల పై సర్వే చేయాలని ఎంపీడీవోలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సచివాలయ

సిబ్బందిని ఇంటింటికి పంపి సర్వే చేయాలని తెలిపారు. ఈ సర్వే ను సోమవారం మొదలు పెట్టి శుక్రవారం నాటికి పూర్తి చేసి నివేదిక అందజేయాలని తెలిపారు. ఆ నివేదికల ప్రకారంగా వారికి కావలసిన ఉపకరణాలు అందజేసి వారి ముఖంలో చిరునవ్వును చూడాలని ఆయన అన్నారు. గ్రామ సచివాలయము, వార్డు సచివాలయం సిబ్బంది చేసే సర్వేలు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టిలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. సర్వే నివేదికలను రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. సిబ్బంది సర్వేలను పూర్తిస్థాయిలో చేయుటకు ఎంపిడిఓలు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి పద్మ, బాపట్ల డిఎల్‌డిఓ విజయలక్ష్మి, చీరాల డిఎల్‌డిఓ పద్మావతి, వీక్షణ సమావేశం ద్వారా అన్ని మండలాల ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలి

ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 17)

ఏపీ శాసనమండలి సమావేశాలలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తామని.. వాగ్దానం చేసిందన్నారు. డిగ్రీ విద్యార్థులతో పాటు పీజీ విద్యార్థులు 40 వేల మంది ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు..ఇంకా పెండింగ్ లో ఉండటం వల్ల కళాశాలలో సర్టిఫికెట్లు కూడా తీసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారందరికీ ఎప్పటిలోగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లిస్తారని ప్రశ్నించారు. యుజీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు 4200 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించాల్సి ఉందని తెలిపారు. ఈరోజు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు అందక దాదాపుగా 13 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ రోజు 2 వేల కోట్లు వసతి దీవెనకు... హాస్టల్ ఫీజులు కూడా పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో 2018-19 కి సంబందించి 1880 కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉంటే.. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత.. 2019-20..కి ఫీజు రీయింబర్స్మెంట్ నిధులతో పాటు.. పాత బకాయిలను కలిపి 4200 కోట్ల రూపాయల ఒకేసారి జమ చేయడం జరిగిందన్నారు. క్రమం తప్పకుండా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించిన ప్రభుత్వం.. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వాటిని త్వరగా చెల్లించి.. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని.. ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో జిల్లా పరిషత్ లో హైస్కూల్ ం పాఠశాలలు ప్రభుత్వ విద్యా వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నయాన్నారు. గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేద గ్రామీణ ఆడపిల్లలకు అందుబాటులో జూనియర్ కళాశాల ఉండాలన్న సంకల్పంతో 292 హైస్కూల్ పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. హై స్కూల్ ప్లస్ పాఠశాలల మూలంగా అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పీజీటీ లుగా ప్రమోషన్ లు కల్పించామని తెలిపారు. ఆ తరువాత సంవత్సరం 2024లో మరో 210 కో ఎడ్యుకేషన్ పాఠశాలను హై స్కూల్ ప్లస్ గా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందులో విద్యార్థులు చేరినప్పటికీ స్టాఫ్ నియామకాలు చేపట్టకుండా వాటిని నిర్వీర్యం చేసిందన్నారు. తద్వారా చాలా మంది ఆడ పిల్లలు ఇంటర్ విద్యకు దూరమయ్యారని తెలిపారు. అయితే, ఇప్పుడు పిల్లలు తక్కువగా ఉన్నారన్న కారణంగా జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో ఉన్న మొత్తం 502 హై స్కూల్ ప్లస్ పాఠశాలలనే రద్దు చేస్తామని ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు.ఇది పేద విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో హైస్కూల్ పాఠశాలలుగా అయినా లేదా వాటిని జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలలుగా అయిన పేరు మార్చి అలానే కొనసాగించడం తో పాటు మిగిలిన 210 హై స్కూల్ ప్లస్ లలో కూడా పీజీటీ ల నియామకం జరిపి , పేద, బడుగు, బలహీన గ్రామీణ విద్యార్థులకు ఇంటర్ విద్యను చేరువ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

స్వచ్ఛభారత్-స్వచ్ఛ పూలతోట

(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, మార్చి 17)
తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం పూలతోట గ్రామంలో స్వచ్ఛభారత్ -స్వచ్ఛ పూలతోట నిర్వహించారు. రోడ్లు శుభ్రంగా ఉండాలని, ఇంటిముందు, స్కూలు పరిధిలో పేపర్సు చెత్త ,ఇంటి వేస్ట్ బాక్సులో వేసి నింపిన తర్వాత స్వచ్ఛభారత్ బండి మీ ఇంటి ముందుకు వస్తుందని, బండి దగ్గరికి తీసుకువెళ్లి ఆ బండిలో నింపాలని సూచించారు. పూలతోట పరిధిలోని రెండు కిలోమీటర్లు దూరంలో వేస్ట్‌ని పోసి దాన్ని కాల్చివేయాలన్నారు. ప్రతి అంగడి దగ్గర ఎక్కువ ప్లాస్టిక్ కవర్స్ ఆంగడి ముందర నింపి ఉంటున్నారు. మీ అంగడి దగ్గర పరిశుభ్రంగా ఉంచుకుంటే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని ప్రతి అంగడివారికి తెలిపారు. వారి వారి ఇళ్ల దగ్గర కూడా పరిశుభ్రమించేలా చూసుకోవాలన్నారు.

మాల సంఘాల ఐక్యవేదికలో పలు తీర్మానాలకు ఆమోదం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)
ఒంగోలు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భవనం నందు మాల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ కేవీ కృష్ణారావు ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత మహాసభ రాష్ట్ర నాయకులు చిట్టిమాల సంపత్ కుమార్, వసంతరావు. జై జనం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు చప్పిడి రవిశంకర్, మాల సంఘాల నాయకులు,స్వర్ణ శ్రీహరి,కత్తి సుదర్శనం ,మెడబలిమి సునీల్ ,తదితరులు పాల్గొని కొన్ని దళిత మహాసభ, "మాల సంఘాల ఐక్యవేదిక" ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన ఒంగోలులో జరిగిన మాల మేధావుల సదస్సులో, మేధావులు పలు తీర్మానాలు ఆమోదించారు. ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనల ప్రకారం ఇంపిరికల్ డేటా తయారు చేసి. తగు దామాషా ప్రకారం ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని 25% కు పెంచాలి, ఎస్సీ కులాల్లో ఉన్న వారిని, వారు ఏ మతంలో ఉన్నా, వారిని ఎస్సీలు గానే పరిగణించి రిజర్వేషన్స్ అమలు చేయాలి. మతం మారినంత మాత్రాన కులం మారదు వివక్ష పోదు. మాలల కోసం ప్రత్యేక పరిశ్రమల కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. (మాదిగలకు లిడ్ క్యాప్ ఏర్పాటుచేసిన విధంగా) మాల యువతకు భారీ , అతి భారీ పరిశ్రమలు సబ్సిడీతో కూడుకున్న పరిశ్రమలు ఎలాంటి ష్యూరిటీ లేకుండా పరిశ్రమలే ష్యూరిటిగా మంజూరు చేయాలి. మాల మహిళలకు "డ్వాక్రా రుణాల" ద్వారా "కుటీర ,చిన్న తరహా పరిశ్రమలు" ఏర్పాటు చేయాలి. విదేశాలలో చదివే ప్రతి మాల విద్యార్థికి అయ్యే "పూర్తి ఖర్చును" ప్రభుత్వమే భరించాలి. భూమిలేని ప్రతి మాల కుటుంబానికి రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలి. "1989 ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్" ద్వారా నమోదైన కేసుల విషయంలో ముద్దాయిలకు " 41 " నోటీసులు ఇవ్వకుండా "నాన్ బెయిలబుల్ కింద అరెస్ట్" చేయాలి. ప్రతి జిల్లాలో ప్రభుత్వం "1000 కోట్లు" కేటాయించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ "స్మృతి వనాలు" ఏర్పాటు చేయాలి. ప్రతి జిల్లాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పేరు మీద "స్టడీ సర్కిల్స్" ఏర్పాటు చేయాలి. ఏడున్నర సంవత్సరాలు నిండిన ప్రతి మాల మహిళలకు రూ.5,000 రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలి. 2013 ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు" ఇతర పథకాలకు మార్చకుండా విధిగా ఖర్చు పెట్టాలి ఏ సంవత్సరం బడ్జెట్ ఆ సంవత్సరమే విధిగా అమలు చేయాలి. అమలు చేసే విధంగా చట్టం చేయాలి. కులాంతర వివాహం" చేసుకున్న ప్రతి మాల కుటుంబానికి "ప్రోత్సాహక బహుమతిగా" 20 లక్షల రూపాయలు ప్రభుత్వం కేటాయించాలి. గత ప్రభుత్వంలో నిలుపుదల చేసిన 28 రకాల దళిత పథకాలు, వెంటనే అమలు చేయాలని సదస్సులో తీర్మానించారు.

చంద్రబాబు అబద్ధాల కోరు

నెల్లూరు జిల్లాకు శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా అని తానే పేరు పెట్టానని పచ్చి అబద్ధం చెప్పిన చంద్రబాబు
ఒకరు చేసిన మంచిని తన అకౌంట్లో వేసుకునే దుస్థితి చంద్రబాబుది
నెల్లూరు జిల్లాకు శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా అని పేరు పెట్టింది
దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి
రైతుల బాధలు వర్ణాతీతం
మీడియా సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 17)
ప్రజల్ని మోసం చేసేలా మాయమాటలు చెప్పడంలో చంద్రబాబునాయుడు సిద్ధహస్తుడని.. ఆయన అబద్ధాల కోరని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణిగోవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం నెల్లూరు నగరంలోని డైకస్‌రోడ్డులో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయంలో కాకాణి మీడియాతో మాట్లాడారు. చంద్రబాబునాయుడు పచ్చి అబద్ధాల కోరు అనేందుకు అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ నెల్లూరుజిల్లాకు శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాగా పేరు పెట్టింది తానేనని చెప్పడం నిదర్శనమన్నారు. ఈవిషయాన్ని పచ్చపత్రికలో రాయడం విశేషమన్నారు. నెల్లూరుజిల్లాకు శ్రీపోట్టిశ్రీరాములునెల్లూరుజిల్లా అని పేరు పెట్టింది ఎవరనేది జిల్లాతో పాటు రాష్ట్ర ప్రజలందరికి తెలుసన్నారు. 2008 జూన్ 4వ తేదీ నుంచి నెల్లూరుజిల్లాను శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాగా పిలువబడుతుందని 2008 మే 25వ తేదీన జీఓ ఎంఎస్ నెంబరు 676 ద్వారా ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. నెల్లూరుజిల్లాను పేరు మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఆసమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అయితే మరి చంద్రబాబునాయుడు నెల్లూరుజిల్లాకు అమరజీవి పేరు ఎలా పెడతాడని ప్రశ్నించారు. ప్రజలు నవ్వుకుంటారేమోననే ఆలోచన కూడా లేకుండా చంద్రబాబు కళ్లు ఆర్పకుండా అబద్ధాలు ఎలా చెబుతున్నాడనేందుకు ఇదోక ఉదాహరణ అని చెప్పారు. చిన్నపిల్లలు, చరిత్ర తెలియనీవాళ్లు నెల్లూరుజిల్లాకు శ్రీపొట్టిశ్రీరాములునెల్లూరుజిల్లా అనే పేరును చంద్రబాబునాయుడే పెట్టారని అనుకోవాల్సిదేనన్నారు. సత్యనాదెండ్ల మైక్రోసాఫ్ట్ ఎట్టయ్యాడు..ఎలా ఎదిగాడు..అనే విషయాన్ని చంద్రబాబునాయుడు హైదరాబాద్‌లో తాను మైక్రోసాఫ్ట్ పెడితే అందులో సత్యనాదెండ్ల చేరి అంచలంచెలుగా ఎదిగి మైక్రోసాఫ్ట్‌కు అధినేత అయ్యాడని చెప్పడం జరిగిందన్నారు. దీనిపై ఆరోజే తాను ఖండన ఇచ్చానని కాకాణి చెప్పారు. 1988లో సత్యనాదెండ్ల అమెరికావెళ్లి 1990కల్లా మాస్టర్ డిగ్రీ పూర్తి చేశాడన్నారు. ఆతరువాత 1992లో మైక్రోసాఫ్ట్ కంపెనీలో చేరాడని ఆసమయంలో

చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కాలేదని అలాంటప్పుడు ఈగొప్పతనం నీదెట్ల అవుతుందని ప్రశ్నించారు. ఇలాంటి అబద్ధాలు చెబుతూ చంద్రబాబునాయుడు ఎవరో చేసిన గొప్ప పనులను తానే చేసినట్లుగా ఆయన ఖాతాలో వేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. 2008లో తాను జెడ్పీ చైర్మన్‌గా ఉన్నానని.. ఆసమయంలోనే ఆర్థికశాఖ మంత్రి రోశయ్య నెల్లూరుకు వచ్చి ప్రభుత్వ ప్రధాన కార్యాల్లో ముఖ్యమైన వాటికి శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా అనే పేరుతో బోర్డులు రాయించారన్నారు. ఆతరువాత ఆదేరోజు బహిరంగ సభలో నెల్లూరుజిల్లాను శ్రీపొట్టిశ్రీరాములునెల్లూరుజిల్లాగా పేరు మార్చడం జరిగిందని ప్రకటించారన్నారు. 56సంవత్సరాలకు 56అడుగుల అమరజీవి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నామని చంద్రబాబు చెప్పడం చూస్తుంటే 125 సంవత్సరాల సందర్భంగా అంబేద్కర్‌కు 125అడుగుల విగ్రహాన్ని పెడతాన్ని చెప్పి పెట్టకుండా చేశారన్నారు. అదే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేయించారని చెప్పారు. మాట చెప్పి వదిలివేయడం తప్ప ఏరోజు మాటకు కట్టుబడి ఉండని చంద్రబాబునాయుడు ఇటువంటి కట్టుకథలు చెప్పడం తప్ప మరొకటి లేదన్నారు. చంద్రబాబు మాటలు వింటే అమరజీవి ఆత్మ క్షోభిస్తుందన్నారు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు పొట్టిశ్రీరాముల విగ్రహ ఏర్పాటు గురించి పట్టించుకోలేదన్నారు. దివంగతనేత డాక్టర్ వైఎస్సార్ సీఎం కాగానే మొదటి విడతలోనే నెల్లూరుజిల్లాకు శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాగా పేరు మార్చారన్నారు. ఇందులో చంద్రబాబు నీ పాత్ర ఏమీ లేదని తెలుసుకోవాలని కాకాణి సూచించారు.

రైతుల బాధలు వర్ణాతీతం..

ప్రస్తుత పరిస్థితుల్లో రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని దీంతో వారి బాధలు వర్ణాతీతమని మాజీ మంత్రి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణిగోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. అధికారుల లెక్కలు తప్పాయని, వాస్తవ విషయాలు ప్రభుత్వ దృష్టికి రావడం లేదని దీంతో రైతులకు మేలు జరగడం లేదని పచ్చపత్రికలో రాయడం జరిగిందన్నారు. చంద్రబాబు చేస్తున్న తప్పులను అధికారులమీద నింద వేసి తప్పించుకునే ధోరణి అవలంభించేలా పచ్చపత్రికలో రాతలు రాసిందన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ఎక్కడ చీమ చిటుక్కు మన్నా వైఎస్ జగన్ పాలన ఫెయిల్ అయ్యిందని పచ్చపత్రిక రాయడం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే పచ్చపత్రిక స్వరం మారిందన్నారు. మిరప కాస్త పెరిగిందని ఎదోకరకంగా సర్టిఫికేట్ ఇచ్చేస్తే రైతులకు మేలు చేశామనే పనిఅయిపోయిందని ఆవిషయాన్ని పక్కనపెట్టేసి మరొక విషయాన్ని ఇలా పచ్చపత్రికలో అడ్డగోలు రాతలు రాస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ హయాంలో పుట్టి ధాన్యం ధర రూ.19720 గిట్టుబాటు ధర కల్పిస్తే ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో పుట్టి ధర రూ.15500కు పడిపోయిందని దీంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికార పార్టీకి చెందిన రైతులే మాకు మద్దతు ధర కల్పించండి.. అంటూ ధర్నాలు చేయడం.. అధికారులను కలిసి వినతిపత్రాలు ఇవ్వడం చేస్తున్నారన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్‌లు అందజేత

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)
ప్రకాశం జిల్లాలో రెగ్యులర్‌గా చదువుతున్న విభిన్న ప్రతిభావంతులైన (ఐటిఐ, ప్రొఫెషనల్ కోర్సెస్, డిగ్రీ, పి.జి, ఆపైన) విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా 23 ల్యాప్‌టాప్‌లను జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు 14 కృత్రిమ కాలులను సోమవారం గ్రీవెన్స్ హాలులో అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి చిన ఓబులేసు, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి అర్చన పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద
పోలీసుల పటిష్ట బందోబస్తు

విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, పర్సులు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు
పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా, సాఫీగా జరగడానికి పోలీస్ శాఖ తరఫు నుంచి అన్ని కట్టుదిట్టమైన చర్యలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)
సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతున్న నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది జిల్లాలో పదో తరగతి పరీక్షలు జరుగుతున్న 183 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. పరీక్ష రాసే విద్యార్థులు ఎలాంటి సెల్ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, పర్సులు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు (ఫ్రిస్కింగ్) నిర్వహించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ కేంద్రాల సమీపంలో ఎవరూ గుంపులుగా గుమికూడకుండా, డ్రోన్ లతో నిఘా ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు, పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతరులు లేకుండా చూస్తున్నారు. పరీక్ష కేంద్రాల్లో,చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో పరీక్ష ముగిసేంత వరకు జిరాక్స్, ప్రింటింగ్ సెంటర్లు మూసివేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షలు కొనసాగుతున్నంత సేపు మొబైల్ పెట్రోలింగ్ బృందం నిరంతరం పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. పరీక్షా సమయంలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తున్నారు. పరీక్ష ముగిసాక ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యడానికి పటిష్ట ఎస్కార్ట్ ఏర్పాటు చేసారు. ప్రతిరోజు పరీక్ష పూర్తయ్యే వరకు సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా, సాఫీగా జరగడానికి పోలీస్ శాఖ తరఫు నుంచి అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.

డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు "ఏ" గ్రేడ్ ప్రధానం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)
డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి కల్యాణి తెలిపారు. కళాశాలకు "ఏ" గ్రేడ్‌ను కమీషనర్ అఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి మార్గదర్శకాలను అనుసరించి ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కళాశాలలో విద్యా సంబంధిత అంశాలపై అకడమిక్ ఆడిట్ నిర్వహించామని తెలిపారు. అకడమిక్ అధికారులుగా బాపట్ల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకులు షేక్ అబ్దుల్ కలాం, కందుకూరు టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ కె సుజాత వ్యవహరించారు. వారు కళాశాలలో డిజిటల్ తరగతి గదులు, సెమినార్ హాలు, ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఐకోఏసీ కోఆర్డినేటర్ పి కుసుమ కుమారి, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ పి ఇందిరా, డాక్టర్ ఏవీ రాజ్యలక్ష్మి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పనితీరును సమగ్రంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అకడమిక్ ఆడిట్ ఫలితంగా డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు "ఏ" గ్రేడ్ ను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 17)
మండలంలోని కె అగ్రహారం గ్రామంలో మార్చి 18వ తేదీన ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో రామాలయం ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ వైద్య శిబిరం నందు కంటికి సంబంధించిన సమస్యలు, ఎముకలు, కీళ్లు, నరములు, సాధారణ వ్యాధులు ఉచితంగా చూడబడుతుందన్నారు. అలాగే ఈసీజీ, షుగర్, బిపి పరీక్షలు ఉచితంగా చేయబడును. అనంతరం మందులు కూడా ఉచితంగా ఇస్తారని తెలిపారు.

విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్‌లు పంపిణీ చేసిన మురికిమల్ల ఎస్ఎంసీ చైర్మన్

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మార్చి 17)
మండలం మురికిమల్ల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థి,విద్యార్థినిలకు పెన్నులు, ప్యాడ్లు ఎస్ఎంసీ చైర్మన్ బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్ అందజేశారు.ఈ సంధర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ పాఠశాలకు, మీ గ్రామానికి, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన అన్నారు. చదువు మనిషి యొక్క జీవన శైలిని,సంస్కారాన్ని, నడవడికను,మారుస్తుందని సమాజంలో గౌరవాన్ని పెంచుతుందని అదేవిధంగా చదువు ద్వారా వ్యక్తి యొక్క జీవన శైలిని, ఆర్థిక పరిస్థితులను, గౌరవాన్ని, వాళ్ళ కుటుంబ పరిస్థితులను, వ్యవస్థలోని మార్పును మనం గమనించవచ్చు. తద్వారా మీ చుట్టూ ఉన్న సమాజం కూడా అభివృధి చెందుతుంది. పేద విద్యార్థులకు చదువే ఆస్తి మీ భవిష్యత్ కు మీరే భాద్యులు.పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న ప్రతి విద్యార్థి ప్రశాంతముగా,ఏ వత్తిడి లేకుండా,పరీక్షలు వ్రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని,భవిష్యత్తులో విద్యార్థులందరూ ఉన్నత విద్యను అభ్యసించాలని,తల్లితండ్రులకు, మీ పాఠశాలకు,మీ ఉపాధ్యాయులకు, మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అలాగే భవిష్యతులో ఉన్నత స్థాయికి చేరుకోని మీ తోటివారికి సహకారంగా నిలవాలని ఆశిస్తున్నామని ఎస్ఎంసి చైర్మన్ బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.బయన్నా, ఉపాధ్యాయులు అంకన్నా , బొజ్జ బయాన్న, చిన్న బయన్నా, వెంకటరమణ, మాధురి, మల్లీశ్వరి, నీలిమ, సునీత,లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

బీపీటీ ధాన్యానికి కనీస మద్దతు ధర దక్కేలా చూడాలి

అసెంబ్లీలో ప్రభుత్వానికి విన్నవించిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 17)

నెల్లూరులో వ్యవసాయ సీజన్ భిన్నంగా ఉంటుందిని, ప్రస్తుతం మొదటి పంట చేతికొచ్చి వరికోతలు జరుగుతున్నాయి, ప్రధానంగా రైతులు బీపీటీ, కేఎన్ఎం, ఆర్ఎన్ఆర్ రకాలను సాగుచేశారు. కేఎన్ఎం, ఆర్ఎన్ఆర్ సాగు చేసిన రైతులకు పెద్దగా ఇబ్బందులు లేవు.బీపీటీ పండించిన రైతులకు మాత్రం కనీస మద్దతు ధర లభించడం లేదని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వానికి పలు విషయాలు విన్నవించుకున్నారు. కనీస మద్దతు ధర పుట్టికి 19700 ఉండగా బీపీటీ ధాన్యాన్ని రూ.16 వేలు, 17 వేలకే అమ్ముకోవాల్సి వస్తోంది. రైతులు పుట్టికి 2 వేలు నుంచి 3 వేలు నష్టపోతున్నారు.ఒక్కో ఎకరాకు 12 వేలు వరకు నష్టం వస్తోంది. ఇటీవల సివిల్ సప్లయిస్ మినిస్టర్ నాదెండ్ల మనోహర్ జిల్లా ఎమ్మెల్యేలతో టెలి కాన్ఫరెన్స్ కూడా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా బీపీటీ రకం పంటను సుమారు 1.50 లక్షల ఎకరాల్లో సాగుచేసి ఉన్నారు. 2018లో నెల్లూరు జిల్లాలో సాగుచేసిన బీపీటీ రకం ధాన్యంలో విరుగుళ్లు సమస్య వస్తే రాత్రి 11 గంటలకు కలిసి సీఎం చంద్రబాబు నాయుడు దగ్గర కూర్చుకుని క్వింటాలుకు 200 బోనస్ రైతులకు ఇప్పించామన్నారు. ఇప్పుడు రైతులకు కనీస మద్దతు ధర దక్కేలా వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్ శాఖ మంత్రులు చర్యలు తీసుకోవాలన్నారు.

నామినేట్ పదవుల్లో దివ్యాంగులకు అవకాశం కల్పించాలి

భోగిని ఆదిశేషు

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 17)

సోమవారం మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనవాణి కార్యక్రమంలో జనసేన పార్టీ మంగళగిరి ఇంచార్జి , చేనేత కార్పొరేషన్ చైర్మన్ , ఏపీ మెడికల్ సర్వీసెస్,ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఏపి ఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుని సోమవారం జనవాణి కార్యక్రమంలో కలిసి వినత పత్రం అందించారు జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు, త్వరలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నామినేట్ పదవుల్లో దివ్యాంగుల కార్పొరేషన్‌లో జనసేన పార్టీలో పనిచేస్తున్న దివ్యాంగులు కూడా అవకాశం కల్పించాలని మిక్కిలి కోరారు.

రామచంద్ర యాదవ్ అరెస్టు దారుణం

139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, ఉలపపాడు, మార్చి 17)

రామచంద్ర యాదవ్ అరెస్టు దారుణమని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో అరెస్టును ఖండించారు. ఈరోజు తిరుపతి నందు అలిపిరి నుండి తిరుమల వెంకటేశ్వర స్వామి వరకు పాదయాత్రగా వెళుతున్న రామచంద్ర యాదవ్‌ని మధ్యలో అరెస్ట్ చేయటం ఏమిటని ప్రశ్నించారు. తిరుమలలో ఫైవ్ స్టార్ హోటల్‌లకు పర్మిషన్ ఇవ్వడం దేవస్థాన పరిసర ప్రాంతాలలో అసాంఘిక కార్యక్రమాలు జరగటం దేవుని అపవిత్రం చేస్తున్నందుకు నిరసనగా వందలాదిమంది భక్తులతో పాదయాత్ర చేయడంలో నేరం ఏమిటని ప్రశ్నించారు ప్రభుత్వం వెంటనే రామచంద్ర యాదవ్‌ని విడుదల చేయకపోతే , నేను ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని శ్రీనివాసులు తెలిపారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లడ్డులో కల్తీ జరిగిందని చెప్పలేదని ప్రశ్నించారు. రామచంద్ర యాదవ్ దేవస్థానం విషయంలో రాజకీయం చేస్తున్నారని నోటీసులు ఏమిటని పోలీసులను, ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు బోర్డు మెంబర్‌గా ఉన్నప్పుడు అది రాజకీయం కాదని ప్రశ్నించారు. ఎప్పుడైతే టీటీడీ బోర్డులో రాజకీయ నాయకులు బోర్డు మెంబర్లుగా లేనప్పుడు మాత్రమే దేవస్థానంలో ఎలాంటి అవకతవకలు జరగవని శ్రీనివాస్ అన్నారు. మంగళవారం లోగా రామచంద్ర యాదవ్‌ని విడుదల చేయకపోతే ఆమరణ నిరాహారదీక్ష చేపడతారని శ్రీనివాసులు తెలిపారు.

విజన్-2020 విజయమే 2047 స్వప్నం సాకారానికి స్ఫూర్తి

స్వర్ణాంధ్ర విజన్ -2047 డాక్యుమెంట్ పై చర్చ సందర్భంగా అసెంబ్లీలో మాట్లాడిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 17)

ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో విజన్ -2020 ద్వారా సాధించిన విజయాలే 2027 స్వప్నం సాకారానికి స్ఫూర్తి అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. చంద్రబాబుకు - జగన్‌కు బాధ్యతగల తండ్రి ప్రణాళికలు, తాగుబోతు కొడుకు చేసిన దివాళాకోరు పనులకు ఉన్నంత తేడా ఉందని, అది ప్రజలు ఇప్పటికే గమనించారని ఎద్దేవా చేశారు. ప్రజల భాగస్వామ్యం, ఎన్డీయే ఆధ్వర్యంలో సుస్థిర ప్రభుత్వంతోనే విజన్-2047 తప్పక నెరవేరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారాయన. సోమవారం అసెంబ్లీలో ఈ మేరకు జరిగిన చర్చలో మాట్లాడారు చీఫ్ విప్ జీవీ. ఎన్డీయే ప్రభుత్వం ఆకాంక్ష. చంద్రబాబు ఆశయం ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాల్లో 2047 కల్లా అన్ని రంగాల్లో నంబర్-1గా నిలబడాలన్న లక్ష్యం సాధించడమే అన్నారు. పేదరిక నిర్మూలన కోసం తీసుకున్న ఇంటికో పారిశ్రామికవేత్త నినాదం తప్పక ఫలితాలు ఇస్తుందని తెలి పారు. చంద్రబాబు అప్పట్లో విజన్-2020 అంటే కొందరు నమ్మలేదని, కంప్యూటర్లు అన్నం పెడ తాయని అనుమానం వ్యక్తం చేసిన వారికి సైబరాబాద్ అభివృద్ధే ఒక నిదర్శనమన్నారు. 1996 లో ఉమ్మడి ఏపీ ఐటీ ఆదాయం రూ.5వేల కోట్లు ఉంటే 2023-24లో హైదరాబాద్ నుంచి 2.7లక్షల కోట్ల ఐటీ ఎగుమతులు జరిగాయన్నారు. ప్రతి రైతు కుటుంబం నుంచి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు వచ్చారని.. వారంతా దేశ విదేశాల్లో స్థిరపడ్డారన్నారు. అమెరికా తలసరి ఆదాయం 60వేల డాలర్లుగా ఉంటే... అక్కడ స్థిరపడిన తెలుగువారి తలసరి ఆదాయం లక్షా 20వేల డాలర్లని గుర్తు చేశారు. ఇప్పుడు అదే తరహాలో ఏపీకి 2047లో తలసరి ఆదాయం రూ.35లక్షలు సాధించాలని లక్ష్యం పెట్టుకున్నారని.. తప్పక సాధిస్తామన్నారు. 2014-19 మధ్య చంద్రబాబు చేసిన అభివృద్ధిని జగన్ సర్వనాశనం చేశాడని ఆ కలలన్నీ ఇప్పుడు తిరిగి సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ చేసిన తప్పిదాలు, ఆలస్యంతో పోలవరం, అమరావతి నిర్మాణ వ్యయం వేల కోట్లు పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో రైతుల ఆదాయం నంబర్-1 స్థానంలో ఉంటే జగన్ ఆత్మహత్యల్లో 3వ స్థానంలో నిలిపారన్నారు. నీతి ఆయోగ్ నివేదికల ప్రకారం నాడు నాణ్యమైన విద్యలో ఏపీ 3వ స్థానంలో ఉంటే... జగన్ 19వ స్థానానికిపడేశారన్నారు. పట్టిసీమ ద్వారా రూ. 50వేల కోట్ల దిగుబడులు సాధిస్తే దాన్నీ కూడా ఆపేశారని వాపోయారు. నాడు రూ. 5లక్షల కోట్ల పెట్టుబడులతో 5.14 లక్షల ఉద్యోగాలు కల్పించామని, అప్పట్లో 4శాతం ఉన్న నిరుద్యోగాన్ని జగన్ 24శాతానికి చేర్చారన్నారు. అందు కే ప్రభుత్వానికి ప్రభుత్వానికి ఉన్న ఈ తేడాను గమనించి ప్రజలు ఎన్డీయేతోనే ఉంటే స్వర్ణాంధ్రప్రదేశ్ స్వప్నం తప్పక సాధించితీరతామన్నారు. దుర్మార్గులకి అవకాశం ఇవ్వకూడదని సూచించారు. చంద్రబాబు తలపెట్టిన నాలెడ్జ్ ఎకానమీ ద్వారా లక్షల ఉద్యోగాలు. 5 నదుల అనుసంధానంతో 30లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని, ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్‌తో పాటు సంపన్నరాష్ట్రంగా దేశంలోనే నంబర్-1 గా నిలుస్తామని ధీమా వ్యక్తం చేశారు

ఫిర్యాదుదారులపై సహృదయ భావనతో వ్యవహరించాలి

నిర్దేశించిన గడువులోపు సమస్యలు చట్ట పరిధిలో పరిష్కరించాలి

జిల్లా ఎస్పీ తుషార్ డూడి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 17)

ఫిర్యాదుదారులపై సహృదయ భావంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి, పోలీస్ అధికారులకు తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం,గ్రామానికి చెందిన 60 సంవత్సరాల వయస్సు కలిగిన మాజేటి శంకర్ కుమార్ అను వ్యక్తి కాలికి గాయమై నడవడానికి ఇబ్బంది పడుతు తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా ఎస్పీ నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చినాడు. సిబ్బంది ద్వారా విషయం తెలుసుకున్న ఎస్పీ స్వయంగా అతడి వద్దకే వెళ్ళి అతడి సమస్యను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు ఎంతో భాదతో వారి సమస్యల పరిస్కారం కోసం పోలీస్ కార్యాలయాలకు వస్తుంటారని, వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించి సహృదయ భావంతో మాట్లాడి వారి సమస్యలను విని వాటిని పరిష్కారం చేస్తామనే భరోసా వారికి కల్పించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీలను చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు సమస్యలను పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు, ఇతర సమస్యలతో 54 మంది అర్జీ దారులు తమ సమస్యలు స్వయంగా విన్నవించుకున్నారని, వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పిజిఆర్ఎస్ సెల్ ఎస్ఐ శ్రీనివాసరావు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల నిరసన

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 17)

ఏపీ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు బాపట్ల తాలూకా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం నుండి 1-7-2018, 1-1-2019 నాటి డిఎ బకాయిలను చెల్లించాలని,1-7-2023 తేదీతో పి.ఆర్.సి కమిషన్ వేయాలని, మధ్యంతర భృతి మంజూరు చేయాలని, విశ్రాంత ఉద్యోగులకు అడిషనల్ క్వాంటమ్, 70 సంవత్సరముల వారికి 10 శాతం,75 సంవత్సరముల వారికి 15 శాతం,80 సంవత్సరముల వారికి20 శాతంగా పునరుద్ధరణ చేయాలని, ఎంప్లాయిస్ హెల్త్ కార్డులతో ఉచిత వైద్యం అందించాలని, తాహసిల్దార్, జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సోమవారము అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధాప్యద శలో నున్న మీకు మీ యొక్క డిమాండ్లు నెరవేర్చవలసినదిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించగలనని తెలిపియున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో చీరాల బాపట్ల నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి వై.వి నరసింహారావు, పీవీ ప్రసాద్, సుబ్బారావు, రామకృష్ణ, బాపట్ల జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోడూరి ఏకాంబరీశ్వర బాబు, జనరల్ సెక్రెటరీ ఎన్. సిద్దయ్య, కోశాధికారి ఎం.వి బ్రహ్మం, ఈ నిరసన కార్యక్రమంలో చీరాల, బాపట్ల నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా బధిరుల పాఠశాలలో సురేంద్ర కుమార్ జన్మదిన వేడుకలు

జన్మదినం సందర్భంగా అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బధిరుల విద్యార్థిని, విద్యార్థులకు భోజనాల ఏర్పాటు దుప్పట్లు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 17)

బాపట్ల వెదుళ్ళపల్లి బధిరుల పాఠశాలలో సోమవారం అఖండ ఫౌండేషన్ సభ్యుడు గోపిశెట్టి సురేంద్ర కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా బదురుల పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.. విద్యార్థి , విద్యార్థుల చేత కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. అనంతరం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ అన్న సంతత్పరణ ఫౌండేషన్ సభ్యులు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని నియోజకవర్గంలో ఆపదని ఎవరైనా వస్తే వారికి అన్నం ముద్ధె ఆర్థికంగా ఆదుకుంటూ ఎన్నో సేవా కార్యక్రమాలను అఖండ ఫౌండేషన్ నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. అందులో భాగంగా సురేంద్ర కుమార్ జన్మదిన సందర్భంగా బదిరుల పాఠశాలలో అన్నసంతర్పణ చేయటం చాలా సంతోషం ఉందని అలాగే అతను ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు పి.బాలకృష్ణ, గొర్ల ఆంజనేయ ప్రసాద్, పులిగడ్డ శ్యాం ప్రసాద్, బధిరుల పాఠశాల ప్రిన్సిపల్, వార్డెన్, తదితరులు పాల్గొన్నారు.